మార్చి - 2026

# హన్నాకృప

ఆధ్యాత్మిక మాస పత్రిక

## విషయసూచిక


| | | |
|---|---|---|
| సంపాదకీయం | కె.ఇ. రాజేంద్ర | 02 |
| జప్పత్వనేహు | కొడవటికంటి | 03 |
| నా చిత్తానుసారుడు | కొడవటికంటి | 05 |
| తింటే చస్తావ్ | కె.ఇ. రాజేంద్ర | 07 |
| ధనము కూర్చు... | హన్నాకృప డెస్క్ | 08 |
| సృష్టికర్త | హన్నాకృప డెస్క్ | 09 |
| సువార్త | సాక్ష్యము | 10 |
| తెలివిలేదు, యోచింపరు | హన్నాకృప డెస్క్ | 12 |
| బైబిల్ ప్రాముఖ్యత | హన్నాకృప డెస్క్ | 13 |
| మదర్ తెరీసా | వై. ప్రసాద్‌రావు | 15 |
| తల్లిదండ్రులారా! | కె.ఇ. రాజేంద్ర | 17 |
| దేవుని మార్గములో... | డా॥ సుష్మ, నెల్లూరు | 19 |
| నా కుటుంబము | స్త్రీల కొరకు | 20 |
| పాపము | చిన్నపిల్లల పేజి | 22 |
| బైబిల్ పదవినోదం-15 | | 24 |



**సంపాదకులు :**

**కె. ఇమ్మానియేల్ రాజేంద్ర**
B.A.,B.L.,




**చందా వివరాలు :**
**సంవత్సర చందా రూ. 350/-**
పోషక చందా రూ. 1500/-
జీవితచందా రూ. 5000/-



**చిరునామా :**
ఎడిటర్, హన్నాకృప
పోస్ట్‌బాక్స్ నెం.51, క్లౌపేట, 6వలైను
ఒంగోలు-523001, ప్రకాశంజిల్లా
సెల్ : 9440217726



**బ్యాంకు అకౌంటు వివరాలు :**
A/c Name: **K. Emmanial Rajendra**
A/c No.: **10957294340**
Bank: SBI Main Branch, Ongole
IFSC Code : SBIN0000890


| | |
|---|---|
| సీరియల్ నంబరు | |

సంపాదకీయం....

# విశ్వాసము కాపాడుకో

హన్నాకృప పాఠకులకు ప్రభువు నామమున వందనములు.

'విశ్వాసము' అనే పదము ఎంత గొప్పదో, క్రైస్తవులలో దానికి అంత విలువ లేదు. ఎందుకంటే ఎవరైనా సరే చర్చిలో అడుగుపెడితే చాలు వారికి 'విశ్వాసి' అనే బిరుదు ఇచ్చేస్తారు. వారు హృదయపూర్వకముగా దేవున్ని నమ్మినా నమ్మకపోయినా వారు 'విశ్వాసులు' అయిపోతారు. వారికి ఆవగింజంత విశ్వాసము లేకపోయినా, ఎలాంటి విశ్వాస పరీక్ష ఎదుర్కోకపోయినా 'విశ్వాస వీరుల' జాబితాలోకి పేరు ఎక్కించేస్తారు. *"సహోదరులారా, మీ విశ్వాసమునకు కలుగు పరీక్ష ఓర్పును పుట్టించు నని యెరిగి, మీరు నానా విధములైన శోధనలలో పడునప్పుడు అది మహానందమని యెంచుకొనుడి"* (యాకోబు 1:2-3). ఎలాంటి పరీక్షలు, శోధనలు, క్రైస్తవుడైనందుకు ఎలాంటి బాధలు అనుభవించకపోయినా, వారు విశ్వాసులు అయ్యే పనైతే, *"మనుష్య కుమారుడు వచ్చునప్పుడు ఆయన భూమి మీద విశ్వాసము కనుగొనునా?"* (లూకా 18:8) అని యేసుప్రభువు అనుమానం వ్యక్తం చేయడానికి కారణం ఏమిటి? సాతాను తానే 'వెలుగుదూత' వేషము వేసుకొని చర్చిలోకి ప్రవేశించి, 'మీరు చర్చికి వస్తే చాలు పరలోకము వెళ్తారు' అని అబద్ధ బోధకులతో చెప్పించడం ద్వారా సంఘస్తులను తప్పుదోవ పట్టిస్తుంది. కాబట్టి చర్చికి వెళ్ళడమే చాలా గొప్ప విషయంగా భావించే సంఘస్తులు, వారి వేషము మార్చరు, భాషను మార్చరు, వారికి ఎలాంటి పోరాటము ఉండదు. చెడ్డమాటలు పలుకకుండా వారి నాలుకను, మోహపు చూపు చూడకుండ కళ్ళను, దురాలోచనలు రాకుండా వారి హృదయాన్ని కట్టడి చేసుకోని వారికి ఏ విషయంలో 'మంచి పోరాటం' ఉంటుంది? ధనాపేక్ష కలిగి విలాసవంతమైన జీవితం జీవించేవారు విశ్వాసులెలా అవుతారు? 'నా మట్టుకైతే బ్రతుకుట క్రీస్తే' అని చెప్పి, సమస్తము త్యాగము చేసి, దేవుని కోసము చావడానికి సిద్ధపడిన అపొస్తలుడైన పౌలు విశ్వాసముతో మన విశ్వాసమును పోల్చుకోవచ్చునా? విశ్వాసముతో జీవించడమంటే చర్చికి వెళ్ళినంత సులభము కాదు. ప్రతిక్షణం మన హృదయములో పుట్టే కోరికలను చంపుకుంటూ వెళ్ళాలి. ఇది ఒక్కరోజుతో ముగిసే ప్రక్రియ కాదు. మన చివరి శ్వాస వరకు ఈ పోరాటం ఉంటుంది. ఈ లోకానికి భిన్నంగా జీవించడమే ఒక పోరాటం. ఈ పోరాటంలో ఓడిపోకుండా ఉండటమే విశ్వాసాన్ని కాపాడుకోవడం. నీ విశ్వాసాన్ని కాపాడుకోవాలంటే నీ హృదయములో వాక్యము ఉండాలి. ఆ వాక్యాన్ని దివారాత్రము ధ్యానించాలి.

**-కొడవటికంటి ఇమ్మానియేల్ రాజేంద్ర, ఎడిటర్**

**K. Emmanial Rajendra, SBI Main Branch, Ongole**

**A/c No. 10957294340**

# జప్నత్పనేహు



**(యోసేపు జీవిత చరిత్ర)**

**– కొడవటికంటి**

"ఇంట్లోకి..." అన్నాడు వియాన్, వియాన్ వేగంగా కదుల్తుంటే జప్నత్పనేహు అతని వెంట బయలుదేరాడు. చుట్టూ చక్కని తోట మధ్యలో అందమైన తెల్లని కట్టడం వియాన్ యొక్క కళాభిరుచిని చాటుతున్నాయి. ఇప్పుడు వియాన్ ముగ్గురు పిల్లల తండ్రి. బాధ్యతలు కలిగిన ప్రభుత్వ ఉద్యోగి. వియాన్ సంభ్రమాశ్చర్యాలతో ఇంటి కుడివైపుగా దారి తీసి ఇంటి వెనుక ఉన్న చిన్న ఇంటిలోకి ప్రవేశించాడు. జప్నత్ప అందులో ఉన్న ఆసనాలలో ఒకదాని మీద కూర్చున్నాడు.

"వియాన్! చాలాకాలం క్రితం నన్ను నిజంగా చంప డానికి ప్రయత్నించిన అన్నలు, ఆ చావు తప్పించిన నా అన్నలు, అందరూ ఈ రోజు నా యెదుట నిలిచారు. ఇరవై మూడు సంవత్సరాల క్రితం దేవుడు నాకు కలలో చూపిం చిన రీతిగానే ఇప్పుడు ఉంది" చెప్పాడు జప్నత్ప.

"మీ అన్నలు ధాన్యం కొనడానికి వచ్చారన్న మాట" అడిగాడు వియాన్.

"ఔను, వాళ్ళు నన్ను గుర్తించలేదు. కాని నేను వాళ్ళను గుర్తించాను. వారికి అన్యునివలె కనబడి వారితో కఠినంగా మాట్లాడాను. ఇదంతా అక్షాపు సమక్షంలో జరిగింది. అయినా అక్షాపుకు ఈ వివరణ ఏమి నేను చెప్పలేదు. అతనికి కొంత అర్థమై ఉంటుంది. ముఖ్యంగా మా తండ్రి ఇంకా జీవించి యున్నాడని, నా తమ్ముడు క్షేమంగా ఉన్నాడని తెలుసుకున్న ప్పుడు, నాలో రేగిన ఈ అలజడి బయటకు పొక్కకుండా ఉండేందుకు వారిని వదలి నీ దగ్గరకు వచ్చాను" అన్నాడు.

వియాన్ ఆలోచిస్తూ ప్రక్కనే ఉన్న ఆసనం మీద కూర్చున్నాడు. "ఇప్పుడు ఏమి చెయ్యాలనుకుంటున్నారు?" అని అడిగాడు వియాన్.

"వారి ఎదురుగా ఉంటే ఉద్వేగం అదుపులో ఉంచడం కష్టం. తండ్రి, తమ్ముని క్షేమ సమాచారం తెలిసింది. కనుక తమ్ముడ్ని ఇక్కడకు రప్పించుకుని తర్వాత విషయాలు ఆలో చించవచ్చును. ఇంతకాలం నేను నా రక్త సంబంధులను మరచిపోయానని, ప్రేమానురాగాలతో నిమిత్తంలేని స్వతం త్రుడనయ్యానని నమ్మాను. ఈ ఐగుప్తు నా తల్లిలా, ప్రజలు నా సహోదరులుగా భావించాను. కాని నేటి వారి రాకతో నాలో నేను ఇంతవరకు అబద్ధంగా జీవించానని తెలుసు కున్నాను. ఇప్పుడు దీని ముగింపు.

అందుకే ఇక్కడికి నా వారి యొద్ద నుండి దేవుడు నన్ను విడదీసిన తర్వాత నాకు ఆప్తునిగా, నిన్ను నాకు అనుగ్రహించాడు. ఇప్పుడు నా వారితో కలువబోయేట ప్పుడు నీ ఉనికి నాకు చాలా అవసరమని భావిస్తున్నాను" అని తల వంచుకొని రెండు చేతులతో తలను పట్టుకుని అలానే ఉండిపోయాడు ఆలోచిస్తున్నట్లు.

వియాన్‌కి ఒక ప్రక్క సంతోషం, మరో ప్రక్క భయాం దోళనలు కలిగాయి. బానిసగా పరిచయమై, ప్రభువుగా మారిన జప్నత్ప ఇంతవరకు దేవుని వలననే నడిపించబడిన యోసేపు, ఇప్పుడు మానవుని వలన ఊరడించబడవలెనన్న కోరిక? ఇదంత మానవ సహజం! జప్నత్ప క్షణంసేపు అలల వలన కొట్టబడి ఇటు వచ్చాడే కాని త్వరగానే నిమ్మళింపబడు తాడు అనుకుంటూ జప్నత్ప వైపు చూచాడు. తలవంచి కూర్చున్న జప్నత్ప, ఇంటికి దారి మర్చిపోయిన చిన్న పిల్ల వానివలె కనిపించాడు. దగ్గరగా చేరి వీపు మీద చెయ్యివేసి నిమిరాడు.

ఇరవై రెండు సంవత్సరాల క్రితం తనను ఓదార్చిన వియాన్, ఇలా వీపు మీద చెయ్యి వేసి మాట్లాడి ఎన్ని సంవ త్సరాలయ్యిందో! యోసేపుగా ఉన్నప్పుడు తను సంపాదించు కున్న ఆత్మీయులందరూ జప్నత్పనేహుగా మారిన తర్వాత మామూలు మనుషులుగా మారిపోయారు. ఇది తను కావాలని కోరుకున్న మార్పు కాదు. విధి చేసిన విన్యాసం.

అలానే వియాన్ వైపు చూస్తూ "ఇప్పుడు నా పెద్ద కుమారునికి ఎనిమిదవ సంవత్సరం, ఆసెనతు కూడా తను హెబ్రీయుడ ననే భావన కొంచెమైనా తన హృదయంలో దాచుకోలేదు. ఇప్పుడు తన ఇంట్లోనే జాతుల సమస్య ప్రారంభం" అన్నాడు.

వియాన్, జప్నత్ప ప్రక్కనే ఉన్న పీఠమును దగ్గరగా లాగి ప్రక్కన కూర్చుని "యోసే...." అన్నాడు మృదువుగా.

ఉలిక్కిపడి లేచాడు జప్నత్ప. "నీవు యోసేపు నుండి జప్నత్ప అవడానికి ఐగుప్తులోనే పన్నెండు సంవత్సరాలు పట్టింది. ఇప్పుడు జప్నత్ప యోసేపు అవడానికి ఎంత సమయం పడ్తుందో ఆలోచించు. దేవునికి, అదే, మీ దేవునికి తగిన కాలమందు తగిన పని చెయ్యడం ఎలాగో తెలుసు. ఆ సమయం లోపలే నువ్వెందుకు పరిష్కారం కొరకు ప్రయత్నం చేస్తావు? ఈ రోజున నువ్వు ధాన్యం కొనడానికి వచ్చిన, నీ అన్నల వద్ద నిన్ను నీవు ప్రత్యక్షపరచుకోవాల్సిన అవసరం ఏమొచ్చింది? ఆ సమయం వచ్చినప్పుడే, దాని సంగతి ఆలోచించాలి. ముందుగానే మన చేతిలో లేని, మన వల్ల కాని కార్యాల కొరకు ఎందుకు వ్యధ చెందాలి?"

జప్నత్ప వియాన్ వైపు చూసాడు. ఇరవై సంవత్సరాల క్రితం వియాన్‌కి, ఇప్పుడు వియాన్‌కి ఎంత బేధం. ఇరవై సంవత్సరాల క్రితం ఎడారులలో, ఎండలో, పట్టణాలలో, కొండల మీద గూడు విడచి తిరిగిన వియాన్, తన స్నేహితు నిగా, అన్నగా ఐగుప్తుకు స్నేహితునిగా...

పని పిల్ల తీసికొని వచ్చిన పానీయం ఇద్దరూ తీసు కున్నారు. జప్నత్ప కొద్దిగా త్రాగి వియాన్ వైపు చూచాడు.

"మద్యం కదా?" అన్నాడు మళ్ళీ కొంచెం సేవిస్తూ జప్నత్ప.

"అవును తీసుకోండి!" ఇప్పుడు అది అవసరమే, అన్నాడు నవ్వుతూ వియాన్. తన హృదయంలోని కఠిన పదార్ధం ఏదో దానంతట అదే కరిగి పోతున్నట్లు అనిపించింది. ఇప్పుడు తేలిగ్గా గాలి పీల్చుకొనగలిగినట్లు అనిపించింది. పాత్ర ఖాళీచేసి ఎదురుగా బల్ల మీద ఉంచితే, వియాన్ దానిని మళ్ళీ నింపాడు.

సాయంకాలం దాటిపోయి చీకటి పడుతుంది. జప్నత్పలో, మెంఫిస్ పట్టణంలోని తన ఇంటికి వెళ్ళాలని తలంపు కనబడలేదు. ఆ రాత్రి చాలా ప్రొద్దుపోయే వరకు వియాన్ మాట్లాడుతూ గడిపాడు. ఉదయాన్నే బయలుదేరి నైలునది దాటి మెంఫిస్ వచ్చి, తన నివాసంలో ప్రవేశించి, ఆ రోజంతా ఇంటి వద్దనే ఉండి పిల్లలతో గడిపాడు. మూడవ రోజు పెందలకడ లేచి సిద్ధపడి, రథం మీద కూర్చున్నాడు. రథం రాజఖైదీల కారాగారం వైపుగా కదలింది. ఆ కారాగారం సమీపించే కొలది జప్నత్ప గుండె వేగంగా కొట్టుకుంటుంది. ఇప్పటికి తొమ్మిది సంవత్సరాల క్రితం ఇదే తన ఇల్లు, నివాసం. ఇప్పుడు ఇక్కడ తన అన్నలు ఉన్నారు. రూబేను అన్న, యూదా అన్న, వారు కలలో కూడా ఇక్కడ ఉండకూడని వారు అనుకుంటూ, తన రథం దిగేటప్పటికి మొత్తం పని వారందరు సిద్ధంగా నిలబడి ఉన్నారు. తన అన్నలు ఉన్న గదికి రాగానే పదిమంది అన్నలు తనకు నేల మీద సాష్టాంగ నమస్కారం చేసారు. అక్షాపు వారి మంచి, చెడ్డలు చూస్తూ ఉన్నట్లు కనిపించాడు. అక్షాపు జప్నత్ప ప్రక్కనే నిలబడ్డాడు. **(సశేషం)**


**ఫోన్‌పే ద్వారా లేదా గూగుల్ పే ద్వారా పత్రిక చందా పంపించాలంటే క్రింది క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి**

Scan & Pay Using PhonePe App

Emmanial Rajendra

సీరియల్

# నా చిత్తానుసారుడు



(దావీదు జీవిత చరిత్ర)

- కొడవటికంటి

"మీకాలు" అన్నాడు దావీదు.

ఆమె కళ్ళు మూసుకుంది. బుగ్గల మీద కన్నీరు ధారగా జారింది. లేచి నిలుచుని ఆమె చేతిలో పాత్ర తీసుకొని ఒక్క గుక్కలో త్రాగేసి వెనుతిరిగాడు.

"కూర్చోండి" అంది చిన్నగా.

"ఈసారి" అన్నాడు.

బయటికి వచ్చినా ఆమె చూపులు తనను వెంటాడు తున్నాయని తెలుసు. జీవితంలో మధురమనేది ఏదైనా వుంటే అది ఆమెతోనే మొదలైంది. ఆమె తన యొద్ద నుండి వెళ్ళిపోతూ ఆ మాధుర్యాన్ని తన వెంట తీసికొని వెళ్ళింది. అయితే అది ఆమె దగ్గరే దొరుకుతుంది. అబీగయీలు దగ్గర ఆదరణ దొరుకుతుంది. బిడ్డకి తల్లి అందించే ఆదరణ. మీకాలు దగ్గర ఉన్నదేదో అది ఇక ఎక్కడా దొరకదు, అందుకే ఆమెది అలా ఎవరికీ పనికిరాని అందమైన జీవితం. దేవుడు న్యాయవంతుడు. ఎప్పుడు తన ఆసనం మీద కూర్చున్నాడో కూడా తెలియదు. ఎంతసేపయింది తను సభలోనికి ప్రవేశించి తన ఆలోచనలలోను నుండి బయటపడినప్పటికీ అందరి ముందు ఆ సంగతి బహిర్గతం చేయదలచుకోలేదు.

ఇంకా ఆలోచిస్తునట్లునే "సిత్రూ" అని పిలిచాడు. సిత్రూ దగ్గరకి వచ్చాడు.

"దానియేలు దగ్గరకి వెళ్ళు" అని తల పైకెత్తి అబీషైని చూసాడు. తన ఆసనం మీద కూర్చున్నాడు కాని తల తన వైపు త్రిప్పలేదు. షావూలు లేచి వందనం చేశాడు. దావీదు తల ఆడించి దగ్గరకు రమ్మన్నాడు.

దగ్గరగా వచ్చి "దాను నుండి బెయేర్షెబా వరకు ఇశ్రాయేలీయుల పెద్దలందరూ ఎవరికి వారుగానే హెబ్రో నుకు బయలుదేరారు. ఇది ఎవరి ఏర్పాటు కాదు. దైవ ఘటన. వచ్చేవారందరిది ఒకే ఉద్దేశ్యం. మిమ్ములను పన్నెండు గోత్రములకు రాజుగా అభిషేకించటమే" అన్నాడు షావూలు.

"అబీషై" అన్నాడు. లేచి నిలుచుని వందనం చేసి దగ్గరగా వచ్చాడు.

"అబీషై, ఇశ్రాయేలీయుల పెద్దలందరికి తగిన రీతిగా బస ఏర్పాటు చేయటానికి అహీతోపెలుతో మాట్లాడండి" అన్నాడు. అబీషై బయటకి వెళ్ళిపోయాడు.

దావీదు షావూలు వైపు చూచి, "వారందరికి తగినంత ఆహారం సమకూర్చ వలసిందని బేత్లెహేము వెళ్ళి మా అన్న ఓజెముకు చెప్పు" అన్నాడు.

"అవసరం లేదు రాజా, వచ్చు వారందరూ గాడిదల మీదను ఒంటెల మీదను కంచరగాడిదల మీదను ఎద్దుల మీదను ఆహార వస్తువులైన పిండి వంటకములను, అంజూరపు అడలను, ఎండిన ద్రాక్షాపండ్ల గెలలను, ద్రాక్షారసమును, నూనె, గొఱ్ఱెలను పశువులను విస్తారంగా తీసుకొని వస్తున్నారు" అన్నాడు.

దావీదు తేలికగా గాలి పీల్చుకున్నాడు.

అప్పటి నుండి మూడురోజుల వరకు హెబ్రోను మహాసందడితో నిండిపోయింది. ప్రతిరోజు వందలలో తరువాత వేలలో అన్ని గోత్రముల వారు వచ్చి దావీదును రాజుగా అభిషేకించుట చూడాలని విడిది చేసారు. మూడవ రోజున కబ్సెయేలు ఊరు నుండి వచ్చిన నోబు యాజకుల సమూహంలో శూరుడైన బెనాయా ఒకడు. వీరందరూ కలసి హెబ్రోనులో దావీదుకు పట్టాభిషేకమునకు ఏర్పాట్లు చేసారు.

దాదాపు లక్షమంది జనంతో హెబ్రోను నిండిపోయింది. అందరి నోట ఒకటే మాట దావీదు రాజు. ఇశ్రాయేలీయులకు మొదటి రాజుగా సౌలును స్వీకరించినా అతనిలో రాజరికము కనిపించలేదు. కాని రాజుగా అభిషేకించబడక పూర్వమే దావీదులోని రాచరికతను, ఠీవిని, పౌరుషమును ముందుగానే ప్రజలు చూచారు. ఇశ్రాయేలు దేశంలో దావీదు కీర్తి ముందుగానే ప్రకటించబడినది. దావీదు యొక్క శౌర్యం గూర్చి, పరాక్రమమును గూర్చి ఎవరికిని ఇసుమంతైనా అనుమానం లేదు. మరలా ఇశ్రాయేలీయులందరూ ఎవరి

పట్టణాలకు వారు వెళ్ళిపోయిన తర్వాత యోధులు మాత్రమే నిలిచిపోయారు. రెండురోజులు విశ్రాంతి తర్వాత అబీషై యోధులనందరిని సమకూర్చి సమావేశం ఏర్పాటు చేసి ప్రతి గోత్రంలో నుండి ఒక పెద్దను కూడా ఆ సమావేశంలో హాజర య్యేలా ప్రేరేపించారు. సైన్యాధిపతులను, సహస్రాధిపతు లను, శతాధిపతులను అర్ధశతాధిపతులను ఏర్పాటు చేశారు.

తర్వాత పెద్దలు కూడుకున్నారు. దావీదు పెద్దన్నలు అబీనాదాబు, ఏలియాబు, షమ్మా, అహీతోపెలు, యూషై వీరందరిని కూర్చినవాడు అబీషై. అబ్నేరును యోవాబు చంపినప్పుడు ప్రక్కన వుండి కూడా అతనిని ఆదుకోలేదని దావీదుకు అబీషై మీద కొరవయున్నది. అయినప్పటికి తన కష్టదినములన్నిట తనకు తోడుగా ఉన్నవాడు, తన మేనల్లుల్లందరిలో పెద్దవాడు కనుక అతని ద్వారనే అన్ని కార్యక్రమాలు జరుగుతున్నాయి. మునుపు యూదా గోత్రము నకు మాత్రమే రాజైన దావీదు, ఇప్పుడు దాను మొదలు బెయేర్షెబా వరకు ఉన్న పన్నెండు గోత్రముల ఇశ్రాయేలీయు లకు రాజయ్యాడు. కనుక రాజధాని రాజ్యము యొక్క నాభీస్థానంలో ఉండాలనే సూచన వచ్చింది. బేతేలు అని కొందరు, షెకెము అని కొందరు సూచించారు. కాని అబీషై మనసంతా బేత్లెహేం మీదనే వున్నది. తానేమి మాట్లాడలేదు.

అహీతోపెలు అన్నాడు "ఇటు యూదాలో కాని అటు ఇశ్రాయేలులో కాని ఎవరికి సంబంధించని చోట రాజధాని –రాజు ఫలాని గోత్రికుడనే భావం లేకుండా ఉంటుంది. దేవుడు బెన్యామీనీయులలో నుండి రాజును ప్రథమముగా ఏర్పాటు చేసాడు. నేటి రాజు యొక్క పట్టపురాణి కూడా బెన్యామీనీయురాలు అయినందున యెబూసు, మోరీయా ప్రాంతం బాగుంటుంది" అన్నాడు.

"కాని యెబూసీయులను యెహోషువ కాలంనుండి త్రోసి వేయలేదే" అన్నాడు అబీనాదాబు.

"అది జరిగిపోయిన కథ ఇప్పుడు జరగబోయేదిదే" అన్నాడు అహీతోపెలు.

"యెబూసు కోటను పట్టుకోవటం అసాధ్యం. అది యెరికో కోటవలె ఆనాటి నుండి పదిలంగా ఉంచబడింది" అన్నాడు షమ్మా.

"దానిని జయించేది మనం కాదు, దేవుని చిత్తమైతే అది మనది. కాబట్టి యెబూసును స్వాధీనపరచుకుంటాం" అన్నాడు దావీదు.

సైన్యమంతా సరిచూసుకొని వారికి బత్తెము ఏర్పాటు చేసిన తర్వాత దావీదు కొందరు దూతలను యెబూసునకు పంపించాడు. వారు వెళ్ళి సర్వశక్తిగల దేవుడు బెయేర్షెబా నుండి దాను వరకు ఉన్న భూభాగమును తన జనాంగ మైన ఇశ్రాయేలీయులకు స్వాస్థ్యంగా ఇచ్చియున్నాడు. ఏ కారణం వలననైతేనేమి యెహోషువ తర్వాత ఇన్ని సంవత్సరాలు యెబూసు మీ ఆధీనంలోనే యున్నది. ఇశ్రాయే లీయులకు రాజును ఏర్పాటు చేసిన తర్వాత మొదటి రాజైన సౌలు తన సొంత పట్టణంలో గిబియాలో నివశించి రాజ్య మేలేటప్పుడు మీతో సహవాసంగా యుండి తన రాజ్యము నేలియున్నాడు.

ఇప్పుడైతే యెహోవా సౌలును తొలగించి నన్ను రాజుగా నియమించి యున్నందున మోరీయాను రాజధానిగాచేసి పరిపాలించనవసరమై యున్నందున యెబూసును వదలి వెళ్ళవలసి యున్నది అని కబురు పంపించాడు.

యెబూసు రాజు తన ప్రజలతో ఆలోచన చేసి "నీవు వచ్చిన యెడల ఇచ్చట గ్రుడ్డివారును, కుంటివారును నిన్ను తోలివేతురు" అని కబురు చేసాడు.

అప్పుడు దావీదు సభాస్థలిలో వున్నాడు. "యెబూసీయు లను హతము చేయు వారందరు నీటికాలువ పైకి వెళ్ళి దావీదునకు హేయులైన గ్రుడ్డివారిని, కుంటివారిని హతము చేయవలెను. మరియు ఎవడు ముందు యెబూసీయులను హతము చేయునో వాడు ముఖ్యుడగును, సైన్యాధిపతి యగును" అని అన్నాడు.

యోవాబు తన అన్న అబీషైతో "నీవు ముందుగా ఎక్కి వెళ్ళమన్నాడు. అయితే అబీషై నేను సైన్యాధిపతినైనా కాక పోయనా దావీదు దగ్గర అన్నీ అధ్యక్షతలు కలిగి యున్నాను. కనుక నీవే దీనిలో, అంటే మిగిలిన యోధులందరిలో శౌర్యము చూపించవలసినది" అన్నాడు. **(సశేషం)**



# ‘తింటే చస్తావ్’



భలే చెప్పావులే, తింటే ఎవరైనా చస్తారా అని అనాలనుకుంటున్నారా? తినడం వల్లనే మనకు చావు వచ్చింది అని బల్లగుద్ది మరీ చెప్తాను. మన తాత, అవ్వ ఉన్నారు కదా, అదేనండీ, ఆదాము, హవ్వలు. వాళ్ళ వల్లనే కదా మనకి చచ్చే చావొచ్చింది. వాళ్ళు పండు తినకుండా ఉండి వుంటే ఈ పాటికి మనమంతా ఎంచక్కా ఏదెను తోటలో కావలసిన పండ్లు తిని హ్యాపీగా బతికేసేవాళ్ళం కదా. తినడానికి దేవుడు కావలసినన్ని పండ్లు ఇచ్చినా అత్యాశకు పోవడం వలన ఈ రోజు చావుకు భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. చాలామంది ఏమంటారంటే అసలు దేవుడు ఆ ‘మంచిచెడ్డల తెలివినిచ్చే చెట్టు వేయడం ఎందుకు? వేయకపోతే ఈ పరిస్థితి ఉండేది కాదు కదా అని. అలాగైతే అసలు మనుష్యులనే సృష్టించకుండా ఉంటే చెట్టు వేయాల్సిన అవసరమే ఉండేది కాదు కదా! మనం పెద్ద మేధావులము కాబట్టి దేవునికి సలహాలు ఇవ్వాలి మరి. దేవుడు ఎంతో ఇష్టపడి తన కోసం చేసుకున్న మనుష్యులు తనను ప్రేమిస్తారో లేదో, తన మాట వింటారో లేదో వారిని పరీక్షించడానికి చెట్టు వేశాడు. పండు తినడంలో పాపము ఏమీ లేదు కానీ, మాట వినకపోవడమే పాపము. తినడానికి వారికి ఎన్నోరకాల పండ్లు ఇచ్చినప్పటికీ దేవుడు తినవద్దని చెప్పిన పండు తినడం వలన దేవుని ఆజ్ఞని మీరి వాళ్ళు పాపం చేశారు. ‘పాపము చేయు ప్రతివాడును ఆజ్ఞను అతిక్రమించును; ఆజ్ఞాతిక్రమమే పాపము’ (1యోహాను 3:4). హవ్వ దేవుని ఆజ్ఞను మీరి పాపము చేయడానికి కారణం ఏంటి? హవ్వకు పండు తినాలన్న ఆశ వున్నప్పటికీ చస్తామనే భయంతో తినలేదు. ఎప్పుడైతే సాతాను ‘మీరు చావనే చావరు’ అని చెప్పిందో అప్పుడు హవ్వకు ధైర్యం వచ్చింది. అంతేకాక మీరు దేవతలవలె ఉంటారని చెప్పి హవ్వని పురికొల్పింది. పండు తినాలన్న ఆశ వలన హవ్వ సాతాను ప్రలోభాలకు లొంగి దేవుని ఆజ్ఞను అతిక్రమించి పండు తినింది. మనమంతా హవ్వ రక్తం పంచుకొని పుట్టాము కాబట్టి ఆ బుద్దులు మనకు కూడా వచ్చాయి. ‘భూమి మీద మీ కొరకు ధనమును కూర్చుకొనవద్దు;... నీ ధనమెక్కడ నుండునో అక్కడనే నీ హృదయము ఉండును... మీరు దేవునికిని సిరికిని దాసులుగా నుండనేరరు’ (మత్తయి 6:19,21,24) అని చెప్పినప్పటికీ ఈ లోకంలో మనకున్న ఆశలనుబట్టి సాతాను మనల్ని ప్రలోభాలకి గురిచేసి ‘డబ్బు లేకపోతే ఈ లోకంలో ఎలా బ్రతుకుతారు? డబ్బు సంపాదించుకోవడం పాపము కాదు కదా అని మనల్ని పురికొల్పి దేవుని మీద ఆధారపడకుండా చేస్తుంది. దేవుడిచ్చిన ఆరోగ్యం, తెలివితేటలు కాకుండా డబ్బుంటే చాలు ఇంకేం అవసరం లేదు అన్నంతగా మనుష్యులని ప్రలోభపెట్టడం ద్వారా మనం సాతాను మాట విని, మేమేం తక్కువ తినలేదు అన్నట్లు హవ్వ మనస్తత్వాన్ని మనం కూడా ఆపాదించుకున్నాం. దేవుని ఆజ్ఞను మీరటమే పనిగా పెట్టుకున్న మనం, ఆదాము, హవ్వలు దేవుని శాపానికి గురైనట్లు మనం కూడా దేవుని శాపానికి గురవుతున్నాము. ‘పండు’ అప్పటి మానవులకు పరీక్ష ‘డబ్బు’ ఇప్పటి మానవులకు పరీక్ష. అప్పుడు పండు తినడం వలన మనిషి జీవితంలోకి చావు ప్రవేశించింది. ఇప్పుడు డబ్బు కూర్చు కోవడం వలన మనిషి చావుకు దగ్గరైపోతున్నాడు. పండు ‘తింటే చస్తావ్’ అని అప్పుడు చెప్పిన దేవుడు, ‘వెఱ్ఱివాడా, యీ రాత్రి నీ ప్రాణము నడుగుచున్నారు’ (లూకా 12:20) డబ్బు కూర్చుకుంటే చస్తావ్ అని ఇప్పుడు చెప్తున్నాడు. మనకి డబ్బు కావాలో, ప్రాణము కావాలో తేల్చుకోవాల్సింది మనమే.


**ఫోన్‌పే లేదా గూగుల్ పే ద్వారా పత్రిక చందా పంపవలసిన ఫోన్ నంబరు**

**9 4 4 0 2 1 7 7 2 6**

# ధనము కూర్చుకొందురు గానీ...

**“మనుష్యులు వట్టి నీడవంటివారై తిరుగులాడుదురు. వారు తొందరపడుట గాలికే గదా వారు ధనము కూర్చు కొందురుగాని అది ఎవనికి చేజిక్కునో వారికి తెలియదు” (కీర్తనలు 39:6).** ఇశ్రాయేలీయుల అరణ్య ప్రయాణంలో దేవుడు వారికి ఆకాశం నుండి మన్నాను కురిపించి నప్పుడు, ‘తలకు ఒక్క ఓమెరు’ చొప్పున కూర్చుకొనమని దేవుడు స్పష్టంగా చెప్పాడు. అయినప్పటికీ కొంతమంది అత్యాశతో ఎక్కువ కూర్చుకున్నప్పుడు ఒక ఓమెరు కంటే ఎక్కువ కూర్చుకున్నది పాడైపోయి కంపు కొట్టింది. అది తినడానికి పనికి రాలేదు. మన్నా ప్రతిరోజూ వారికి దొరుకుతుంది. అయినప్పటికీ వారి అత్యాశ, కక్కుర్తి, దేవున్ని నమ్మకపోవడం ఇవన్నీ ఎక్కువ కూర్చుకోవడానికి పురికొల్పాయి. ఈ లోకంలో మనుష్యులు తమ జీవితకాలానికి సరిపోయినంత కంటే ఎక్కువ సంపాదించి కూడబెట్టుకుంటుంటారు. త్వరగా కోటీశ్వరులై పోవాలని, చాలా తొందరపడుతుంటారు. ఈ లోకంలో జీవించడానికి డబ్బు అవసరమన్నది కాదనలేని సత్యం. అయినప్పటికీ, అవసరానికి మించి సంపాదించడం అది కీడుకే తప్ప మేలుకి మాత్రము కాదు. ‘దేవుడు కావాలా? ధనము కావాలా?’ అని మనిషి ఎంచుకోవాల్సి వస్తే, మనుష్యులు ఖచ్చితంగా డబ్బు వైపే మొగ్గు చూపుతారు. అంతగా మనిషిని ప్రభావితం చేస్తుంది ధనము. ధనాపేక్ష కలిగినవారు వారి మనస్సులో దేవునికి చోటియ్యరు. కాబట్టి, వారు అనేక అక్రమ మార్గాల ద్వారా డబ్బు సంపాదిస్తారు. ఈ డబ్బు సంపాదన అనేది ఒక వ్యసనంగా మారిపోతుంది. చెడు వ్యసనాలకు బానిసలైన వారు దాని నుండి బయట పడటం ఎంత కష్టమో, ధనాపేక్ష కలిగిన వారు కూడా ఆ వ్యసనము నుండి బయటపడలేరు. డబ్బుతో కూడిన వ్యవహారాలన్నీ మానసిక ఆందోళనలు కలిగించి, తీవ్ర ఒత్తిడికి లోనయ్యేలా చేస్తాయి. తద్వారా శరీరము బలహీనమై అనేక రకాల జబ్బులు వస్తుంటాయి. అంతేకాక, డబ్బు విషయంలో గొడవలు జరుగుతుంటాయి. అవి హత్యలు, ఆత్మహత్యల వరకు దారితీస్తాయి. ఆస్తుల కోసం తల్లిదండ్రులను చంపే బిడ్డలు, బిడ్డలను చంపే తల్లిదండ్రులు ఉంటారు. డబ్బుతో సుఖవంతమైన జీవితం జీవించవచ్చు అనే భ్రమలో తమ జీవితాలను నాశనం చేసుకొనేవారు కోకొల్లలు. *“ధనాపేక్ష సమస్తమైన కీడులకు మూలము”* అని 1తిమోతి 6:10లో బైబిలుచెప్పే మాటలు అబద్దాలు కావు, అక్షర సత్యాలు. ధనవంతులైన వారి కుటుంబం మొత్తం ప్రమాదాల్లోనో, హత్య కావింపబడో కనుమరుగయ్యాక, వారు ఎంతో కష్టపడి సంపాదించి కూడబెట్టుకున్నది ఎవరు అనుభవిస్తారు? తమ జీవితాన్ని దేవునితో కాక ధనముతో నడిపించు కునే వారి జీవితాలు తృప్తికరముగా ఉండవు. మాకు అంత డబ్బుంది, ఇంత డబ్బుంది,అని చెప్పుకోడానికి తప్ప డబ్బు వలన ఎలాంటి ప్రయోజనం లేదు. *“కన్నులారా చూచుటయేగాక, ఆస్తిపరునికి తన ఆస్తివలని ప్రయోజనమేమి?” (ప్రసంగి 5:11).* ఈ లోకంలో మనఅవసరాలు తీర్చుకోడానికి దేవున్ని ఆశ్రయించాలే తప్ప ధనమును కాదు. *“దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తుయేసునందు మహిమలో మీ ప్రతి అవసరమును తీర్చును”* అని ఫిలిప్పీ 4:19లో చెప్పిన దేవున్ని ఆశ్రయిస్తే మనకు కీడు చేసే ధనాపేక్ష నుండి రక్షింపబడతాము.

## సాక్ష్యాలకు ఆహ్వానము

మీ జీవితాలలో దేవుడు చేసిన మేలులను ఇతరులకు తెలియపరచుట ద్వారా దేవుని నామానికి మహిమ కలగడమే కాక వినినవారు విశ్వాసంలో బలపడుటకు మీ సాక్ష్యం ఉపయోగపడవచ్చు. కావున మీ అమూల్యమైన సాక్ష్యాలు మాతో పంచుకొనిన యెడలవాటిని సంతోషంగా పత్రికా ముఖంగా ప్రచురించుటకు మేము సిద్ధంగా ఉన్నాము. దేవుని నామ ప్రకటనలో మాతో పాటు మీరు పాలి భాగస్తులు కావాలని ఆశిస్తున్నాము.

# సృష్టికర్త

దేవుడు మానవుని కొరకు చేసిన అద్భుత సృష్టిలో మూడవ దినమున చేసిన నిత్య అద్భుతం మనం నివసించే భూమి.

భూమిని గూర్చి, భూమిపై ఉన్న అద్భుతాలను గూర్చి వివరించుట కష్టము. అందుకే భూమిపైని దేవుని ప్రతి సృష్టికి ఒక అధ్యయన శాస్త్రం ఉన్నది. జియోలజి, బయోలజీ, ఓషనోగ్రఫి అని మానవుడు చేసే రకరకాల అధ్యయనాలు దేవుని అపరిమిత శక్తిని ఊహించడానికి చేసే చిరుప్రయత్నం అని చెప్పవచ్చు.

మనం నివసించే ఈ భూమి లోతు ఎంత? అంటే ఇప్పటివరకు జరిగిన పరిశోధనల ప్రకారం భూమి యొక్క లోతు 6,371 కి.మీ గా కనుగొన్నారు. అంటే భూమి యొక్క మధ్య భాగానికి చేరాలంటే 6,371 కి.మీ లోతు త్రవ్వాలి. భూమి యొక్క ఒక చివరి నుండి మరొక చివరికి చేరడానికి 12,742 కి.మీ లోతు త్రవ్వాలి. 1989 సం॥లో సోవియట్ శాస్త్రవేత్తలు 12,262 మీటర్ల లోతున్న ఒక సొరంగాన్ని త్రవ్వారు. ఈ బోర్‌ని త్రవ్వడానికి 19 సం॥లు పట్టింది. అంతకంటే ఎక్కువ తవ్వడానికి సాధ్యపడలేదు ఎందుకంటే భూమి లోపల ఉష్ణోగ్రత చాలా ఎక్కువగా ఉంటుంది. 2012 వరకు భూమి మీద ఉన్న అతి లోతైన బోర్ హోల్ ఇదే. అయితే 2012లో రష్యాకి చెందిన ఎక్సాన్ కంపెనీ ఆయిల్ బోర్‌ను తవ్వడం జరిగింది. దీని లోతు 12,376 మీటర్లు. ఇంతకు మించి తవ్వడం ఎక్సాన్ కంపెనీ వల్ల కాలేదు. ఈ లోతు ప్రపంచంలోనే ఎత్తైన టవర్‌గా పేరు గాంచిన 'బుర్జ్‌ఖలీఫ' తో పోలిస్తే ఈ లోతు 19 బుర్జ్‌ఖలీఫలతో సమానం. అయితే విచిత్రమేమిటంటే భూమి యొక్క పూర్తి లోతుతో పోలిస్తే ఈ లోతు 1% మాత్రమే. నేటికి కూడ భూమిపైన ఉన్న లోతైన త్రవ్వకం ఇదే.

***"జనులు తిరుగు స్థలములకు చాలా దిగువగా మనుష్యులు సొరంగము త్రవ్వుదురు... భూమి మీద ఆహారము పుట్టును దాని లోపలు భాగము అగ్ని మయమై నట్లుండును" యోబు 28:5***

మోడ్రన్ టెక్నాలజి ఉపయోగించినప్పటికి భూమిని 20 కి.మీ. మించి త్రవ్వలేక పోయారు. ఎందుకనగా భూమి నుండి 12,262 మీటర్ల లోతులో ఉష్ణోగ్రత 180° సెల్సియస్ ఉంటుంది అంటే అక్కడి ఉష్ణోగ్రతలను తట్టుకోవడం ఎటువంటి లోహానికైనా కష్టం. ఆ వేడికి ఎలాంటి పదార్థమైనా సరే కరిగిపోవాల్సిందే అంతటి ఉష్ణోగ్రతను తట్టుకొనే టెక్నాలజీ ఇంకా రాలేదు. భూమి యొక్క మధ్యభాగంలో ఉష్ణోగ్రత 6000° సెల్సియస్ ఉంటుంది. ఈ ఉష్ణోగ్రత సూర్యుని ఉపరితలంపై ఉండే ఉష్ణోగ్రత కంటే ఎక్కువ. కాబట్టి ఆ ఉష్ణతీవ్రతను తట్టుకునే టెక్నాలజీ లేదు. ఒక వేళ అంత ఎక్కువ ఉష్ణోగ్రతను తట్టుకున్నప్పటికి భూమి లోపల ఒత్తిడిని తట్టుకోవడం చాలా కష్టం. భూమిని త్రవ్వే కొలది ఉష్ణోగ్రతతో పాటు ఒత్తిడి కూడా పెరుగుతుంది. భూమి యొక్క మధ్యలో, భూమి పైన ఉన్న ఒత్తిడికి 300 మిలియన్ రెట్ల ఎక్కువ ఒత్తిడి ఉంటుంది. అంత ఒత్తిడిని కాదు కదా కనీసం ఆ ఒత్తిడిలో 5% తట్టుకునే శక్తి కూడా ఇప్పుడున్న టెక్నాలజీకి లేదు.

***"భూమి యెన్నటికిని కదలకుండునట్లు ఆయనను దానిని పునాదుల మీద స్థిరపరచెను" కీర్తనలు 104:5***

దేవుని జ్ఞానాన్ని తెలుసుకోడానికి ఒక్క క్షణమైన ఆలోచిస్తే దేవుని యొక్క ఔన్నత్యమేమిటో తెలుస్తుంది. అటువంటి దేవుని శక్తి సామర్థ్యాలను గుర్తించి, ఆయన అనంత జ్ఞానసంపద ముందు మనం ఎంత అల్పులమో, బుద్ధిహీనులమో గ్రహించగలిగితే మనపట్ల ఆయన ప్రేమ విలువ మనకు అవగతమౌతుంది. అప్పుడు ఆత్మతో సత్యముతో ఆయనను ఆరాధిస్తాము.

సాక్ష్యము

# సువార్త

నా పేరు పద్మ. నా తండ్రి పేరు బాగయ్య, తల్లి బాగమ్మ. మెదక్ జిల్లా జోగిపేట వద్ద నాగులపల్లె అనే చిన్న కుగ్రామము. మా గ్రామంలో బడి లేదు. చర్చిలేదు. ఒకే ఒక క్రైస్తవ కుటుంబము ఉండేది. యేసు అనే పేరు కూడ అక్కడ వినబడదు.

మేము నలుగురు సంతానము. ఇద్దరు ఆడపిల్లలలో ఇంటికి పెద్దబిడ్డను. సరియైన వృత్తిలేక మా తండ్రి కుటుంబమును పోషించలేక పోయినందున మేము కటిక దారిద్ర్యము అనుభవించాము. చదువు అసలే లేదు.

హైదరాబాదులో మా మేనమామ ఉన్నారు. ఎప్పుడైనా వారి ఇంటికి వెళ్తే కూరతో అన్నం తినేవాళ్ళము. మిగిలిన రోజులన్నీ పచ్చళ్ళే! మా మామ మాకు అన్నం పెట్టగలడే కాని మా భవిష్యత్తు దిద్దలేడు కదా! చూసేవాళ్ళు లేరు.

మా అమ్మ నలుగురు పిల్లలను తీసుకొని, హైదరాబాదు శివార్లలో చిన్నఇంటిలో కాపురంపెట్టి, ఆమె కూలికి వెళ్ళేది. అప్పుడు నా వయస్సు 7 సంవత్సరములు. పది సంవత్సరాలు వచ్చిన తర్వాత నేను కూడ మా అమ్మతో పనికి వెళ్ళేదానను.

నాకు పదమూడు సంవత్సరాల వయస్సులో మా ఇంటి ప్రక్కన ఒక క్రైస్తవ కుటుంబంలోని ఆంటీ – 'నువ్వు ఆఫీసులో పనిచేస్తావా?' అని అడిగింది. నాకు చదువు లేదు కదా!' అన్నాను. 'నువ్వు చదువుకున్న అమ్మాయిలాగే కనిపిస్తావు. ఫోను దగ్గర కూర్చునే పని ఉంది. ప్రక్కన నేనుంటాను!' అంది. నేను ఆ ఉద్యోగంలో చేరాను.

ఫోనులో – ఆ ఆంటీ చెప్పిన మాటలు తప్పితే, ఇక వేరే మాటలు చెప్పనవసరం లేనందున ఉద్యోగం బాగా ఉండినది. ఫోనులో మాట్లాడటం నేర్చుకున్నాను. ఎవరైనా మనుష్యులు వస్తే మాట్లాడలేకపోయేదానను. మగవారిని చూస్తే చాలు భయం వేసేది. ఆరునెలలు గడిచిన తర్వాత కొంచెం స్థిమితపడ్డాను.

'అరోరా పౌల్ట్రీ ప్రాడక్టు' అనే కంపెనీ యజమాని డానియేల్ పిళ్లైగారు నేను పనిచేసే చోటుకు వచ్చేవారు. ఆయన నాతో మంచిగా మాట్లాడేవారు. స్నేహపూరితంగా ఉండేవారు. ఆయన లక్షలలో వ్యాపారం చేస్తున్నప్పటికి చాలా మర్యాదగాను, ఆదరణగాను పలకరించేవారు.

ఎవరైనా బీద అమ్మాయిని, ఎక్కువ చదువుకోని అమ్మాయిని వివాహం చేసుకోవాలనే తలంపుతో ఉన్నట్లుగా ఆయన నాకు చెప్పారు. ఈ కొద్దినెలల పరిచయంలోనే నన్ను వివాహమాడవలెనన్న తలంపుతో ఉండి నా ఇంటి విషయాలు, పరిస్థితి అన్ని తెలుసుకొని నన్ను వివాహం చేసుకున్నారు. ఆయన క్రైస్తవుడే కాని క్రీస్తు ప్రభువుతో సహవాసము లేనివాడు. ఆశ్చర్యక రీతిలో వివాహమైనది.

గర్భవతినయ్యాను. కాని మూడవ నెలలో అబార్షన్ అయింది. తర్వాత ఎంత కాలానికి గర్భవతిని కాలేదు. నాకు ఎంతో విచారము కలిగేది. నాభర్త తన గదిలో మోకరించి ప్రార్థన చేసుకొనేవాడు. నేను మాత్రం అనేక విగ్రహాలకు సంతానము కొరకు పూజలు చేసాను. ఎన్నో నోములు చేసాను. చాలా కాలం నుండి నాకొక క్రైస్తవ స్నేహితురాలు ఉన్నది. మేమిద్దరము లోకసంబంధముగానే జీవించేవారము. ఒకసారి వారి స్వస్థలము ఒంగోలుకు వచ్చాము. వారి బంధువులు భోజనానికి ఆహ్వానించారు. ప్రార్థన చేస్తున్నప్పుడు నేను కళ్ళు తెరిచే ఉండేదానను. ప్రార్థన అయిపోయి ఆమేన్! అనేటప్పుడు కళ్ళు గట్టిగా చాలాసేపు మూసి ఉంచేదానను. అందువలన నేనెక్కువ భక్తిగలదానిని అనుకొనేవారు. పెద్ద బొట్టు పెట్టుకొనేదానను. ఆ బొట్టు వెనుక నా హృదయం ఎంతో చీకట్లో ఉండినది. నా ఫ్రెండు యొక్క నాన్నగారు నా ఫోటో తీసుకొని 'నీ కొరకు ప్రార్థిస్తాను' అన్నాడు. ప్రార్థన అంటే ఏమిటో, ఎలా చేయాలో, ఎవరికి చేయాలో నాకు తెలియదు. నా కొరకు ఎందుకు ప్రార్థన చేస్తారు? ఏమని

ప్రార్థన చేస్తారు? అని అనుకున్నాను. రక్షణ అంటే నాకు తెలియదు.

బిడ్డలకొరకైన నా కోరిక అలానే ఉంది. ఒకరోజు మేమున్న అపార్టుమెంట్‌కు 'విఠల్' అనే సువార్త సేవకుడు వచ్చాడు. నాకు యేసు ప్రభువును గురించిన సువార్త చెప్పాడు. ఆ విధముగా మూడు సంవత్సరాలు అప్పు డప్పుడు వచ్చి వాక్యము చెప్పి ప్రార్థించి వెళుతుండేవాడు. అయినా నేను విగ్రహారాధనలోనే ఉన్నాను.

నా పెనిమిటి తన గదిలో ప్రార్థన చేసుకొనేవాడు. ఒక రోజు విఠల్ పాస్టరుగారు రక్షణ విషయమై వాక్యము చెప్పి వెళ్ళిపోయిన తరువాత హృదయంలో యేసుప్రభువును గురించి, ఆయన సిలువను గూర్చి, ఆయన ఇచ్చే రక్షణ గురించి కదలిక మొదలయింది. నా పెనిమిటి ప్రార్థించే గదిలోకి వెళ్ళి ఆయన మోకరించినట్లుగా మోకరించి 'తండ్రి కుమార పరిశుద్ధాత్మ' అని మనుసులో అను కున్నాను. ఇంకా ఏమి ప్రార్థన చేశానో నాకు తెలియదు. ఆ రోజు నుండి రోజు యేసుప్రభువుకు మోకరించి ప్రార్థించాను. 45 రోజుల తర్వాత హాస్పిటల్‌కి వెళ్తే నేను గర్భవతినని చెప్పారు. నాకు తెలియని ప్రార్థన నేను చేస్తే, నా ప్రార్థన విని నన్ను కరుణించిన యేసు మీద నాకు భక్తి కలిగింది.

నాకు చదువు లేదు. కాని నేను వినినది ఇతరులకు చెప్పగల శక్తి నాకు ప్రభువు ఇచ్చాడు. అందువలన అందరికి నా సాక్ష్యము చెప్పడం ఆరంభించాను. నా గదిలోని విగ్రహాలన్నీ పడవేశాను. దేవునిలో ఎదగటం ప్రారంభించాను.

నా భర్త క్రైస్తవుడైనా ఏ రోజు యేసును గురించి నాకు చెప్పలేదు. ప్రభువే నాకు ప్రార్థనచేయడం నేర్పించాడు. అ..ఆ...లు కూడా రాని నాకు బైబిలు చదవటం నేర్పించాడు. చివరికి వంట చెయ్యడం కూడ నేర్పిం చాడు. నాకు ఇద్దరు కుమార్తెలు పుట్టిన తర్వాత ఎన్నో శోధనలు వచ్చాయి. అన్నిటిలో ప్రభువు నన్ను ఆదు కున్నాడు. నా భర్త సి.యస్.ఐ. చర్చి సంబంధి అయి నందున చిలకరింపు బాప్తిస్మం తీసుకున్నాడు. 2000 సంవత్సరంలో మీటింగులకు కుటుంబంతో వెళ్తుండే వారము. 2001 డిశెంబరు 4న ఇద్దరం కలిసి బాప్తిస్మం తీసుకోవాలని అనుకున్నాను.

మేము హిమాయత్ నగర్‌లో కాపురమున్నాము. సాయంకాలం 4 గంటలకు నాకు ఫోన్ వచ్చింది. మా ఆయన ప్రయాణిస్తున్న మారుతి కారు 'లకిడీ కపూల్‌లోని అశోకా హోటల్ వద్ద యాక్సిడెంట్ అయింది. కారు గుల్ల అయింది' అని చెప్పారు. నేను వెంటనే లేచి గదిలోకి వెళ్ళి మోకాళ్ళ మీద వొరిగాను.

'ప్రభువా! నా పెనిమిటికి ఏ అపాయము లేకుండా చేయి. ఇక మేమిద్దరము నీకు సాక్షులుగా నీ సేవ చేస్తామన్నాను. పోలీస్‌స్టేషన్‌కి వెళ్ళి హాస్పిటల్‌కి వెళ్ళాను. నా భర్త వస్త్రములన్నీ రక్తంతో తడిచి ఉన్నాయి. కాని మోకాళ్ళ మీద మూడుకుట్లు పడే దెబ్బమాత్రం తగిలింది. ఎటువంటి అపాయం లేకుండా ప్రభువే కాపాడాడు.

డిశెంబర్ 12 నాటికి మేమంతా మా చిన్నపాప పుట్టినరోజు వేడుకను సంతోషంగా, కన్నీళ్ళతో ప్రభువుకు కృతజ్ఞతాస్తుతులతో జరుపుకున్నాము. డిశెంబర్ 30న నారాయణగూడ బాప్టిస్టు చర్చిలో మేము బాప్తిస్మం తీసు కున్నాము. నా ఇంటిలో ప్రభువుచేసిన అద్భుత కార్య ములు ఎన్నో... ఎన్నో... ఉన్నవి.

పూర్వం సంవత్సరమంతా బిజినెస్ పనులలో మునిగి పోయి ఉండే నా భర్త ఇప్పుడు వ్యాపారం ప్రభువు చేతిలోపెట్టి మాకు ఎక్కడనుండైనా సరే సువార్త సేవకై ఆహ్వానము రాగానే మా సొంత ఖర్చులతో వెళ్ళి వాక్యము ప్రకటించి వస్తున్నాము. వ్యాపారం కాపాడేవాడు ప్రభువే! అది లక్షలతో చేసే వ్యాపారమైనా భయపడనవసరం లేదని మా అభిప్రాయం. ప్రభువు కొరకు మనము ఏమి ఇస్తామో, అది నూరంతలుగా మన ఒడిలో అణచి, కుదించి, దిగజారునట్లుగా ప్రభువు మనకు అనుగ్రహి స్తాడు. డబ్బుతో కొనలేని సంతోష సమాధానములు యేసు సేవలో మేము పొందియున్నాము. ప్రభువు నామమునకు స్తోత్రములు!

## ఇశ్రాయేలుకు (క్రైస్తవులకు)

# తెలివిలేదు, యోచింపరు

బిడ్డలను కన్న తల్లిదండ్రులు వారు అప్రయోజకులైతే వారినిబట్టి సంతోషంగా ఉండగలరా? వారిని చూచిన ప్రతిసారి వారి విషయమై చాలా బాధపడతారు. వారు మారాలని వారికి హితబోధ చేస్తారు. ఇంకా బంధువులతో, స్నేహితులతో చెప్పిస్తారు. వారు మారడానికి చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేస్తారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా వారు మారకపోతే వారిని వదిలేసుకుంటారు. కానీ, దేవుడు మాత్రం అలా వదిలేయడు. చివరి క్షణం వరకు మనుష్యులకు అవకాశాలు ఇస్తూనే ఉంటాడు. ఎందుకంటే, "దుర్మార్గుడు మరణము నొందుట వలన నాకు సంతోషము లేదు; దుర్మార్గుడు తన దుర్మార్గత నుండి మరలి బ్రదుకుట వలన నాకు సంతోషము కలుగును" (యెహేజ్కేలు 33:11) అని దేవుడు మనుష్యులు మారాలని కోరుకుంటున్నాడు. అయినా సరే, మనుష్యులు దేవునికి లొంగటం లేదు. మనుష్యులు ఈ విధంగా దుర్మార్గులుగా ఉండి, నరకమునకు పోవడం ఇష్టంలేని దేవుడు, తాను సృజించిన మనుష్యులను పరలోకమునకు పాత్రులను చేయ సంకల్పించి, తన ప్రియ కుమారుడైన యేసుప్రభువును మానవుల పాపముల నిమిత్తము బలిగా అర్పించుటకు భూమి మీదకు పంపించి సిలువ తన చివరి రక్తపుబొట్టు వరకు కార్చి బలియాగముగా అర్పింపబడ్డాడు. అయినప్పటికీ మనుష్యుల తీరు మారడం లేదు. అదే పాపమనే బురదలో పొర్లుతూ సుఖంగా జీవిస్తున్నారు.

యేసుప్రభువు చనిపోయి మూడవ దినమున మరణ మును జయించి తిరిగి లేచి, పరమునకు ఆరోహణ మయ్యాక, ఆయన శిష్యులు యేసు మరణమును ప్రకటిస్తూ, ఎన్నో శ్రమలను ఎదుర్కొని ఆయన బోధలను బోధిస్తూ, సువార్త ప్రకటిస్తూ గ్రామాలు, పట్టణాలు తిరిగి అనేకమందిని యేసు శిష్యులుగా చేశారు. అంతియొకయ అనే పట్టణము లోని శిష్యులు మొట్టమొదటిగా 'క్రైస్తవులుగా' పిలువబడిరి. సువార్త ప్రకటన ప్రారంభ దశలో యేసుక్రీస్తు పన్నెండు మంది శిష్యులతో పాటు పౌలు తదితరులు ఎన్నో శ్రమలను అనుభవించి హతసాక్షులయ్యారు.

అయితే సాతాను క్రైస్తవ్యమును నాశనము చేయ సంకల్పించి, క్రైస్తవులను తప్పుదోవ పట్టించడానికి అనేక మంది అబద్ధ బోధకులను తయారుచేసి సంఘములలోకి ప్రవేశపెట్టింది. వీరి పని ఏమిటంటే క్రైస్తవుల మనో నేత్రములకు గ్రుడ్డి తనము కలుగజేసి సత్యమును వారికి మరుగుచేసి, అసత్యము వైపు నడిపించటమే. వారి మనో నేత్రములకు గ్రుడ్డితనము కలిగిన క్రైస్తవులు అబద్ధ బోధకు లను వెంబడిస్తూ, యేసును ఆత్మతోను, సత్యముతోను ఆరాధింపక, అసత్యముగా దేవున్ని ఆరాధిస్తున్నారు. బైబిలు చదవి, దివారాత్రము ధ్యానించడానికి సమయము వెచ్చించక, సత్యము గ్రహించక, అబద్ధ బోదకులు ఏమి చెయ్యమంటే అది చేస్తూ దేవున్ని వ్యర్థముగా ఆరాధిస్తున్నారు. "మనుష్యులు కల్పించిన పద్ధతులు దైవోపదేశములని బోధించుచు వారు నన్ను వ్యర్థముగా ఆరాధించుచున్నారు" (మత్తయి 15:9). సాతాను దూతలుగా ఉన్న అబద్ధ బోధకులు క్రైస్తవులను తప్పుదోవ పట్టిస్తూ అనేక ఆచారములను సంఘములలో ప్రవేశపెట్టి వారు చేసేదే నిజమైన ఆరాధన అని, సంఘ స్తులు దాని ప్రకారం చేయకపోతే నరకానికి వెళ్తారని భయ పెడుతూ అబద్ధమును వెంబడించేలా చేస్తున్నారు. "వారి జోలికి పోకుడి; వారు గ్రుడ్డివారైయుండి గ్రుడ్డివారికి త్రోవ చూపువారు. గ్రుడ్డివాడు గ్రుడ్డివానికి త్రోవ చూపిన యెడల వారిద్దరు గుంటలో పడుదురు గదా అనెను" (మత్తయి 15:14). వాక్యము తెలియని గ్రుడ్డివారైన అబద్ధ బోధకులు, వాక్యము తెలియని గ్రుడ్డివారైన సంఘస్తులకు దారిచూపడం వలన ఇద్దరూ గుంట అనేబడే నరకములో పడిపోతారు. బైబిలు చదవడానికి అమితమైన బద్ధకము చూపించే క్రైస్తవులు అబద్ధ బోధకులను కనిపెట్టలేరు. **(సశేషం)**

# బైబిల్ ప్రాముఖ్యత

ఇప్పుడు ఒక్కో పుస్తకంలో ఉన్న విషయాన్ని ఒక్క మాటలో చెప్పుకొని బైబిలు సారాంశాన్ని తెలుసుకుందాం. నిజానికి పుస్తకం యొక్క పేరులోనే సారాంశం ఇమిడి ఉంది.

ఆదికాండము - సృష్టి

నిర్గమకాండము - ఇశ్రాయేలీయుల అరణ్య ప్రయాణం

లేవీయకాండము - ధర్మశాస్త్రము

సంఖ్యాకాండము - పన్నెండు గోత్రములు

ద్వితీయోపదేశకాండము - ధర్మశాస్త్ర ఆచరణ వక్కాణించుట

యెహోషువ గ్రంథము - కానాను ప్రవేశం

న్యాయాధిపతులు - యూదులు దేవునికి వ్యతిరేకముగా ప్రవర్తించుట

రూతు గ్రంథము 'విడుదల'

1సమూయేలు -సమూయేలు, సౌలు, దావీదుల నాయకత్వంలో ఇశ్రాయేలు

2సమూయేలు దావీదు పరిపాలన, యూదా రాజ్యం

1రాజులు - ఐక్యముగా ఉన్న ఇశ్రాయేలు రాజ్యము విడిపోవుట

2రాజులు - విడిపోయిన రాజ్యము (ఇశ్రాయేలు దేశము, యూదా దేశము)

1దినవృత్తాంతములు - వంశావళి చరిత్ర

2దినవృత్తాంతములు - చరిత్ర

ఎజ్రా - యూదుల పునరాగమనము

నెహెమ్యా - యెరూషలేము గోడ తిరిగి కట్టించుట

ఎస్తేరు - తన జాతి ప్రజలను రక్షించుకొనుట

యోబు - ఓర్పుతో కూడిన విశ్వాసము

కీర్తనలు - స్తుతిగీతము

సామెతలు - మనకు జ్ఞానము పుట్టించునవి.

ప్రసంగి - మానవుని తర్కము

పరమగీతము - దేవుని ప్రేమ

యెషయా - క్రీస్తు రాకను గూర్చిన ప్రవచనము

యిర్మీయా - రాబోవు దేవుని తీర్పు

విలాపవాక్యములు - యెరూషలేమును గురించి విలపించుట


యెహెజ్కేలు - మర్మములు, తీర్పు, మహిమ దానియేలు - 4 రాజ్యముల వైభవము, వాటి పతనము

హోషేయా - పశ్చాత్తాపముకైన పిలుపు

యోవేలు - ప్రభువు దినము

ఆమోసు - పాపముకై దేవుని తీర్పు ఓబద్యా - ఎదోము పతనము

యోనా - నీనెవె మీద దేవుని కృప



మీకా - రాబోవు రాజ్యము

నహూము - నీనెవె పతనము

హబక్కూకు - కల్దీయుల తప్పిదములు

జెఫన్యా - యూదా పాపము

హగ్గయి - దేవాలయ నిర్మాణము

జెకర్యా - క్రీస్తును గురించిన ప్రవచనము

మలాకీ - బాప్తిస్మమిచ్చు యోహాను గురుతులు

మత్తయి - రాజైన క్రీస్తు మార్కు - పరిచారకుడైన క్రీస్తు

లూకా - మనుష్యకుమారుడైన క్రీస్తు

యోహాను - దేవుని కుమారుడును, దేవుని (తండ్రి) మూర్తిమత్యమునైన క్రీస్తు

అపొస్తలుల కార్యములు - భూదిగంత సువార్త, పరిశుద్ధాత్మ క్రియలు

రోమీయులకు - కృప వలన రక్షణ

1కొరింథీయులకు - క్రైస్తవ ప్రవర్తన

2కొరింథీయులకు - క్రైస్తవ ప్రవర్తన, జీవితము

గలతీయులకు - క్రీస్తునందలి స్వాతంత్ర్యము, కృపవలన రక్షణ

ఎఫెసీయులకు - క్రీస్తు శరీరమైన సంఘము

ఫిలిప్పీయులకు - ప్రభువునందలి ఆనందం
కొలొస్సయులకు - ఆదిసంభూతుడైన దేవుడు ఆయన మహిమ
1,2 థెస్సలొనీకయులకు - దేవుని రాకడ, ఆశీర్వాదకరమైన నిరీక్షణ
1 తిమోతి - సంఘ క్రమము, నియమములు, పెద్దల అర్హతలు
2 తిమోతి - సత్యవాక్యమునందు స్థిరముగా నుండుట
తీతుకు - సంఘము, పెద్దలుగా ఉండుటకు అర్హతలు
ఫిలేమోనుకు - సహోదర ప్రేమ
హెబ్రీయులకు - ప్రధానయాజకుడైన క్రీస్తు
యాకోబు - క్రియల మూలమైన విశ్వాసము
1,2 పేతురు - స్థిరమైన విశ్వాసము, రాబోవు మహిమ
1,2,3 యోహాను - సత్య జీవితము, సహోదర ప్రేమ
యూదా - పాపుల అంత్యదశ
ప్రకటన - యుగాంతం, నూతన సృష్టి

ఒకసారి 'అవర్ డైలీ బ్రెడ్' తెలుగు వర్షన్‌లో బైబిల్ గ్రంథ ఔన్నత్యం గూర్చి చదివాను. ఒక పాస్టర్‌గారు, ఖగోళ శాస్త్ర ప్రొఫెసర్‌గారు విమాన ప్రయాణం చేస్తూ ఒకరినొకరు పరిచయం చేసుకుంటు వారి వారి ఉద్యోగా లను గురించి వ్యాఖ్యానించుకున్నారు. ప్రొఫెసర్: "బైబిలు చెప్తున్నది చాలా సామాన్యమైన సందేశం. దాని సారాంశం నీ పొరుగు వారితో మర్యాదగా ఉండు గొడవ పెట్టుకోకు" అని అందుకు పాస్టర్‌గారు "చాలా బాగుంది ఖగోళశాస్త్రమంటే 'ట్వింకిల్ ట్వింకిల్ లిటిల్‌స్టార్, హౌ ఐ వండర్ వాట్ యు ఆర్' అంతేగదా" అన్నాడంట. ఇంకా ఏమని ఉందంటే-బాలుడు సహితం బైబిలు సత్యాలను అర్థంచేసుకోగలిగినా, పఠించడానికి పూనుకున్న వారికి అనంత విశ్వంలా అనిపిస్తుంది. ఒకటే భాగాన్ని ఎన్నిసార్లు చదివినా ప్రతిసారి మరింకెంతో అర్థం అవుతుంది. బైబిల్ సముద్రం వంటిది. దానిలో ఈత కొట్టవచ్చు, అందులోనే మునిగిపోవచ్చు, అయితే దానిలోని సత్యాలను గ్రహించడానికి, ఆచరించ డానికి సమయం వెచ్చించేవారు శాశ్వతమైన మార్పు నొందుతారు అని వ్రాయబడి ఉంది. **(సశేషం)**

**(22వ పేజీ తరువాయి...)**

డబ్బులలో నుండి ఐదువందలు తీసి ప్రమీల డబ్బులతో కలిపి ప్రమీలకు ఇచ్చి పంపివేసింది.

తను అనుకునట్టు పిక్నిక్‌కి వెళ్ళివచ్చినందుకు, పైగా తను దొంగతనం చేసినట్టు తల్లికి తెలియనందుకు సంతోషంగా ఇంటికి చేరాడు శేఖర్.

లంచ్‌బాక్స్ తీసుకెళ్ళలేదు, మధ్యాహ్నం ఏమి తిన్నావు శేఖర్ అని తల్లి అడిగిన ప్రశ్నకు, ఏమి తినలేదమ్మ అన్నాడు కంగారు పడుతూ. ఇంతలో పక్కింటి ప్రమీల కూతురు వచ్చి ప్రొద్దున మీరు ఐదువందలు ఎక్కువ ఇచ్చారట ఆంటీ, అమ్మ మీకు ఇవ్వమంది అని చెప్పి ఇచ్చివెళ్ళింది. ఆ ఐదువందలను ఎలాగైనా కొట్టేయాలని నిశ్చయించుకున్నాడు శేఖర్.

తల్లి నిద్రపోయాక నిశ్శబ్ధంగా వంట గదిలోకి వెళ్ళి ఐదువందలు తీసుకొని జేబులో పెట్టుకోబోయేంతలో వంటగది లైటు వెలిగింది. గుండెజారినంత పనైంది శేఖర్‌కు. వెనుతిరిగి తల్లిని చూసి భయంతో వణికిపోసాగాడు. అమ్మ తనను కొడుతుందని, అసహ్యించుకుంటుందని భయ మేసింది.

సమాధానం చెప్పలేని స్థితిలో మౌనంగా ఏడుస్తూ నిలబడిపోయిన శేఖర్‌తో తల్లి - దొంగతనం పాపమని నీకు తెలియదా? ఒక్క విషయం గుర్తుంచుకో శేఖర్, పాపం దాగదు. ఒక్కసారి పాపం చేస్తే దానికి మనం దాసులమ వుతాము. నీవు మొదట చేసిన దొంగతనం బయట పడలేదనుకొని అవసరం లేకున్నా మరల దొంగతనం చేయడానికి సిద్ధపడ్డావు అన్నది. నన్ను క్షమించు మమ్మీ ఇంకెప్పుడు దొంగతనం చేయను అని ఎక్కిఎక్కి ఏడుస్తున్న శేఖర్‌ను క్షమించి మరెన్నడు దొంగతనము చేయాలనే ఆలోచన కూడా రాకూడదని హెచ్చరించింది తల్లి.

***తన అతిక్రమములకు పరిహారము నొందినవాడు తన పాపమునకు ప్రాయశ్చిత్తము నొందినవాడు ధన్యుడు.***
***కీర్తనలు 32:1***

# మదర్ తెరీసా

1953 ఫిబ్రవరిలో మిషనరీస్ ఆఫ్ ఛారిటీ సిస్టర్స్ 27 మందితో లోయర్స్ సర్క్యులర్ రోడ్‌కు మారింది. ఇప్పుడు ఆ రోడ్డు పేరును జగదీష్ చంద్రబోస్ రోడ్డుగా మార్చారు. అది మిషనరీస్ ఆఫ్ ఛారిటీస్ కేంద్ర స్థానమైంది. దానికి మదర్ హౌస్ అని పేరు పెట్టారు. నలభై ఏళ్ళలో అది యావత్ క్రైస్తవ కూటమిలో మహా వైభవోపేతంగా వెలిగిపోయే మతశాఖ అయువుపట్టు అవుతుందని వాళ్ళు ఆనాడు ఏ మాత్రం ఊహించి వుండరు. ఇవాళ్టి కార్పోరేట్ భాషలో చెప్పుకోవాలంటే ఖండఖండాంతరాల సభ్యులతో అదొక అంతర్జాతీయ సంస్థగా ఎదిగి వుండేదని ఊహించి వుండరు. ప్రపంచంలోనే పరమ నిరుపేదలకు తగ్గ విశాల ప్రాంతంగా ఎదుగుతుందని వాళ్ళు ఆనాడు ఊహించి వుండరు. మందలు మందలుగా ఎగ్జిక్యూటీవ్ అధికారులు లేరు, కంప్యూటర్ల సముదాయం లేదు. టెలెక్స్, ఫ్యాక్స్ యంత్రాలు లేవు ఒక్క టెలీఫోన్ తప్ప. ఖర్చులు పెరుగుతాయని మదర్ తెరీసా ఫోన్ పెట్టించుకోడానికి కూడా ఇష్టపడలేదు. కాని సమయం వృధా కాకుండా వుంటుందని అంగీకరించారు. పైనుదహరించినవేమీ లేకుండానే మదర్ తెరీసా భారతదేశం లోని ప్రతి నగరంలో, పట్టణంలో, అనేక దేశాల్లో పునాదులు వేసుకున్నారు.

ఆది క్రైస్తవ సంఘం పాదులు చేసుకొనే రోజులు గుర్తుకు రాకమానవు. పెంతెకొస్తు పండుగనాడు యేసు శిష్యులు, విశ్వాసులూ అంతా మేడగదిలో వున్నారు. అకస్మాత్తుగా ఆకాశం నుండి హోరుగాలులవంటి శబ్దం వినిపించింది. ఆ ఇల్లంతా దద్దరిల్లిపోయింది. అగ్నిజ్వాలల్లాగా పరిశుద్ధాత్మ వాళ్ళను ఆవరించింది. దాంతో ఆ శిష్యులంతా మహాశక్తి సంపన్నులై నానా భాషలూ మాట్లాడుతూ, ఏ జంకూ బొంకూ లేకుండా వీధుల్లోకి వెళ్ళి యేసుక్రీస్తును గురించి శుభవార్తను లోకానికి అందించారు. యెరూషలేములో పాదులు చేసుకొన్న నిజమైన ద్రాక్షవల్లి రెమ్మలు గోడ మీదుగా ప్రాకి భూదిగంతాల వరకు వ్యాపించాయి (ఆది. 49:22). క్రీస్తు సిలువను తను భుజం మీద వేసుకుని ఒంటరిగా లోకంలో ప్రకాశించిన మదర్ తెరీసా ఆ 'నిజమైన ద్రాక్షవల్లి' కొమ్మల్లో ఒక రెమ్మ. పెంతెకొస్తు అనుభవాన్ని చవిచూపిన ఫలించెడి కొమ్మ (యోహాను 15వ అధ్యాయం).

మదర్ తెరీసా సేవ నలుదిశలా వ్యాపించింది. ఆమె, ఆమె సేవికలు చేస్తున్న గణనీయమైన సేవకు అప్పుడపుడే తగిన గుర్తింపు రావడం మొదలైంది. ఆమె సేవలు బెంగాల్ ముఖ్యమంత్రి డా॥ బి.సి.రాయ్, భారత ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూలాంటి మహానాయకుల దృష్టిలోకి వచ్చింది. డాక్టర్ బి.సి.రాయ్ మహా నాయకుడు. బెంగాల్ ముఖ్యమంత్రిగా ఎక్కువకాలం పని చేసిన వారిలో అతడు ప్రముఖుడు. రాజకీయాలలో తలమునకవుతూనే డాక్టర్ రాయ్ ప్రతిరోజూ ఉదయాన్నే ఒక గంటసేపు ఉచితంగా రోగుల్ని పరీక్షిస్తూ తన వృత్తి ధర్మాన్ని నిలబెట్టుకొనేవాడు. మదర్ తెరీసా ఒకటి రెండుసార్లు డాక్టర్ బి.సి.రాయ్ దగ్గరకు వెళ్ళింది. అయితే ఏ మందుకోసమో, సలహా కోసమో వెళ్ళలేదు. కలకత్తా మహానగరంలో వందలకొద్దీ వున్న మురికివాడల్లో జీవించే వాళ్ళ కష్టాలు వివరించడానికి వెళ్ళింది. పంపుల్లో నీళ్ళు సరిగ్గా రావడంలేదనో, కరెంట్ దీపాలు వెలగటం లేదనో, ఆస్పత్రుల్లో పేదవాళ్ళను సరిగా చూడటం లేదనో విన్నవించుకోడానికి వెళ్ళేది. ముందుగా, ఎవరో పాపం చాలా దయగల తల్లి అనుకున్నాడు డాక్టర్ రాయ్. కాని రాను రాను ఆమె ఉద్దేశాలను, పేదల పట్ల ఆమెకున్న జాలి, దయను గమనించాక ఆమె చేస్తున్న సేవను స్వయంగా చూసి అక్కడున్న వాళ్ళు ఆమె గురించి చెప్పిందంతా విని ఆమెను మహాత్మురాలిగా భావించాడు. ఆనాటి నుండీ మదర్ తెరీసాకు అతని దగ్గర ప్రత్యేకమైన స్థానం ఏర్పడింది.

డాక్టర్ బి.సి.రాయ్ తన 80వ జన్మదినాన ఆఫీసుకు

వెళ్ళాడు. వార్తాపత్రికల ప్రతినిధులు ఆయనను కొన్ని ప్రశ్నలు అడిగి ఒక ముఖ్యమైన ప్రశ్న 'ఎనభై ఏళ్ళు నిండినా మీరింకా ముఖ్యమంత్రిగా ఉండటం చాలా గొప్ప సంగతి. ఈనాడు మీరు ఎవరిని తలచుకున్నారు?' అని ప్రశ్నించారు. డాక్టర్ రాయ్‌కి మహాత్మాగాంధీతో స్వాతంత్ర్యోద్యమాన్ని నడిపించిన అనుభవం వుంది. జవహర్‌లాల్ నెహ్రూతో అత్యంత సన్నిహితంగా మెలిగిన చనువూ వుంది. ఆ యిద్దరిలో ఎవరి పేరు చెబుతాడో అని ఎదురుచూస్తున్నారు. 'మెట్లెక్కి ఆఫీసుకు వచ్చేటప్పుడు నేను మదర్ తెరీసాను జ్ఞాపకం చేసుకున్నాను. పేదవాళ్ళ క్షేమంకోరి ఆమె చేస్తున్న సేవ అమోఘం' అని డాక్టర్ రాయ్ జవాబిచ్చాడు. ఉద యాన్నే వార్తాపత్రికల్లో మదర్ తెరీసా పేరు, డాక్టర్ రాయ్ ఆమెను గురించి చెప్పిన మాటలు పెద్ద అక్షరాల్లో వెలిశాయి.

దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను. దేవుని స్వరూపమందు సృజించెను. స్త్రీగాను, పురుషునిగాను వారిని సృజించెను (ఆది. 1:28). దేవుని స్వరూపమందు జన్మించిన మానవులు ఎందరో అభాగ్యులుగా దిక్కులేని చావుకు గురౌతూ కలకత్తా వీధుల్లో కనిపించడం మదర్ తెరీసాను బాధకు గురిచేసింది. మదర్ తెరీసా కలకత్తాలో సంచరిస్తూ వున్నారు. యిల్లూ, వాకిలీ లేకుండా వీధుల్లో వున్న వాళ్ళని చూశారు. కొన్ని కుటుంబాలు వృథాగా పడి వున్న చెత్తా చెదారంతో ఏదో తలదాచుకునేందుకు నిర్మించుకున్నారు. కొంతమంది పాత గుడ్డలతోను, రెల్లుతోను కప్పులు వేసుకున్నారు. చాలా మందికి ఆ అదృష్టమూ లేదు. గుళ్ళ బయట బిక్షమెత్తు కుంటూ, ట్రాఫిక్ కూడళ్ళలో అడుక్కుంటూ బ్రతుకుతున్నారు. రాత్రిపూట రోడ్డుపైనే నిద్రపోయేవారు. సరైన తిండి లేకపోవడంతో రకరకాల జబ్బులకు లోనయ్యేవాళ్ళు. జబ్బు ముదిరిన ఆ దశలో వాళ్ళకి ఏమీ చెయ్యలేని పరిస్థితి. దాంతో ఎక్కడ వున్నవాళ్ళు అక్కడే దారిప్రక్కన తనువు చాలించేవారు. మున్సిపాలిటీ వాళ్ళకు కబురు తెలిస్తే శవాన్ని తీసుకుపోయే వాళ్ళు. పేరు, వయస్సు, మతం ఏమీ తెలియదు. చనిపోయి నట్లు ఒక రిజిష్టరులో రాసేవారు.

ఒకరోజు మదర్ తెరీసా, తోడుగా వున్న సిస్టర్ కాంప్‌బెల్ హాస్పిటల్ దగ్గర ఒక నడివయస్కురాలు స్పృహ లేకుండా పడివుండటం చూశారు. ఆమె ముఖంపై చీమలు పట్టి, ఎముకలు కొరుక్కు తిన్నట్లుంది. ఆమెను ఎత్తుకుని హాస్పిటల్‌కి తీసుకెళ్ళారు. హాస్పిటల్ వారు చేర్చుకోలేదు. పడకలు ఖాళీ లేవు, చెయ్యగలిందేమీ లేదన్నారు. మదర్ తెరీసా వత్తిడికి తలొగ్గి ఆమెను చేర్చుకున్నారు. తర్వాత కొన్ని గంటలకే ఆమె చనిపోయింది. చనిపోయే వాళ్ళకు ఒక హోమ్ స్థాపించాలని మదర్ తెరీసాకు తోచింది. తనే వాళ్ళ సంరక్షణ చూడాలని నిశ్చయించుకుంది. మోటీజిల్‌లో స్కూలు కొరకు రెండు గదులు అద్దెకు తీసుకున్నారు. దానిలో ఒక గది అవసాన దశలో వున్నవాళ్ళకు హోమ్‌గా మార్చింది. అక్కడ హాస్పిటల్లో చేర్చని వాళ్ళను వుంచేవాళ్ళు. ఆ గది ఎనిమిది చదరపు అడుగులుంటుంది. ముగ్గురు మనుష్యు లను నేలపై వుంచవచ్చు. చికిత్సలు చేయడానికి మదర్ తెరీసాకు స్థలము వుండేది కాదు. ఒకరోజు రాత్రి ఒక మనిషి చనిపోయాడు. ఆ మర్నాడు ప్రొద్దున్న మిగిలిన వాళ్ళు పారిపోయారు. మదర్ తెరీసా బెదరలేదు. మున్సిపాలిటీకి వెళ్ళింది. అక్కడ చీఫ్ ప్రభుత్వం చేయాల్సిన పని ఆమె నెత్తిన వేసుకుంటుందని గ్రహించిన డాక్టర్ అహ్మద్ మదర్ తెరీసాను కాళీఘాట్ ప్రఖ్యాత దేవాలయం దగ్గరకు తీసుకెళ్ళాడు. గుడికి ఆనుకుని రెండు హాల్స్ వున్నాయి వాటిని చూపించాడు. ఎప్పుడో కొన్నేళ్ళ క్రితం ఒక దాత భక్తులకోసం వాటిని కట్టించాడు రాత్రిపూట భక్తులు, యాత్రికులు తలదాచుకోవచ్చని. అవి నిరుపయోగంగా వాడకుండా వున్నాయి. కాని కొందరు తాగుబోతులు, జూద గాళ్ళు వాడుకుంటున్నారు. మున్సిపల్ అధికారులు వారిని తరిమేకంటే, మదర్ తెరీసాకు అప్పగిస్తే రెండు పనులు అవుతాయని డాక్టర్ అహ్మద్ ఆలోచించారు. నూటయాభై పడకలతో చనిపోయే వాళ్ళను అక్కడ వుంచేంత వసతి వుంది. మదర్ తెరీసా వెంటనే ఒప్పుకుని నాలుగు రోజులు శ్రమించి ఆ ప్రాంతమంతా శుభ్రం చేశారు.

**(సశేషం)**

# తల్లిదండ్రులారా!

చాలామంది క్రైస్తవ తల్లిదండ్రులు తమ బిడ్డలను సండేస్కూలుకి పంపించడంతో తమ బాధ్యత తీరిపోయింది అనుకుంటుంటారు. సండేస్కూలు జరిగేదే వారానికి ఒకటి లేదా రెండు గంటలు మాత్రమే. ఆ రెండు గంటలలో కూడా బైబిలు కథలు చెప్పేది ఒక అరగంట చెప్తారేమో. అంటే ఒక నెలలో పిల్లలు బైబిలు గురించి తెలుసుకొనేది 2 గంటలు మాత్రమే. అది సరిపోతుందా? ఈ లోకజ్ఞానము సంపాదించడానికి స్కూలుకి వెళ్ళి రోజుకి కనీసం 6 గంటలు సమయం వెచ్చిస్తున్నారు. ఇంకా ట్యూషన్స్ అని, హోంవర్క్ అని పిల్లల హృదయమంతా ఈ లోకజ్ఞానంతో నిండి పోతుంది. స్కూలు నుండి వచ్చిన పిల్లలను వారు నేర్చుకున్న పాఠాల గురించి అడుగుతూ, దగ్గరుండి హోంవర్క్ చేయించ డానికి సమయం కేటాయించే తల్లిదండ్రులు బైబిలు జ్ఞానము నేర్పించడానికి అంత సమయం కేటాయిస్తారా? ఒకవేళ కొద్దో గొప్పో దేవునిభయం ఉన్న తల్లిదండ్రులు బైబిలు చదువుకో, ప్రార్థన చేసుకో అని చెప్తారేమో తప్ప, దగ్గరుండి హోంవర్క్ చేయించినట్లు, బైబిలు జ్ఞానము నేర్పించడానికి సమయం కేటాయిస్తారా? క్రైస్తవ తల్లిదండ్రులు ఎవరైనా సరే తమ బిడ్డల విషయంలో, దేవునికి భయపడి వణికి పోయేవాళ్ళు ఉంటారా? *"ఎవడు దీనుడై నలిగిన హృద యముగలవాడై నా మాట విని వణకుచుండునో వానినే నేను దృష్టించుచున్నాను" (యెషయా 66:2)* అని వ్రాయ బడిన ప్రకారం దీనమనస్సు కలిగి, నలిగిన హృదయముతో దేవుని మాట విని వణికిపోయే క్రైస్తవులు, సంఘకాపరులు, సువార్తికులతో సహా ఎక్కడైనా కనిపిస్తారా? పోనీ, మీరు వెళ్ళే చర్చీలోనైనా మీకు కనిపిస్తారా? తమ గొప్పలు చెప్పుకోడానికి, చూపించుకోడానికి చర్చీకి వచ్చే క్రైస్తవులే ఎక్కువమంది ఉంటారు. ఖరీదైన బట్టలు, నగలు ధరించి, ఖరీదైన కార్లలో వచ్చి, తమ బిడ్డలు డాక్టర్లు, ఇంజినీర్లు చదువుతున్నారనో, విదేశాలలో ఉద్యోగాలు చేస్తున్నారనో, అందరికంటే ఎక్కువ కానుక ఇచ్చి గర్వంగా ఫీలయ్యే **'పరిసయ్య క్రైస్తవులకు'** దీనమనస్సు, నలిగిన హృదయము కలిగి దేవుని మాట విని వణికి పోవడమనేది తెలియదు. వారు ఎలా జీవిస్తున్నారో తమ బిడ్డలను కూడా అలానే పెంచుతారు తప్ప దీనమనస్సు, నలిగిన హృదయము కలిగి, దేవుని మాట విని వణికిపోవడమనే మాటలను వారి బిడ్డలకు నేర్పరు. పొరపాటున వారి బిడ్డలలో ఎవరైనా దేవునిపనియందు ఆసక్తి కలిగి **'నేను దేవుని పని చేస్తాను'** అని అంటే, వారి తల్లిదండ్రులు **'దేవుడు ఉద్యోగం చేసుకోవద్దని చెప్పాడా?' ఉద్యోగం చేసి దేవునికి దశమభాగం ఇవ్వు, కావాలంటే తీరికవేళల్లో దేవునిపని చెయ్యి. దేవుని పని చేసేవారికి ధనసహాయం చెయ్యి'** అని ఒక పెద్ద క్లాసు పీకుతారు. దేవుడు ఉద్యోగం చేసుకోవద్దని చెప్పాడా అనే ముందు **'మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్త ప్రకటించుడి'** అని యేసుప్రభువు చెప్పిన విషయం, *"అందరును తమ స్వంత కార్యములనే చూచుకొనుచున్నారు గాని, యేసుక్రీస్తు కార్యములను చూడరు" (ఫిలిప్పీ. 2:21)* అని అపొస్తలుడైన పౌలు చెప్పాడన్న విషయం స్వార్థపరులైన తల్లిదండ్రులకు గుర్తుకు రాదు. తల్లిదండ్రులే దేవుడంటే భయంలేకుండా జీవిస్తుంటే, వారి బిడ్డలకు దేవునియందలి భయభక్తులు నేర్పించేదెవరు? కేవలం సండేస్కూలుకి పంపిస్తే సరిపోదు, వీలైనంత ఎక్కువ సమయం మీ పిల్లలకు దేవుని గురించి చెప్పడానికి ఆసక్తి కలిగి ఉండండి. **మీ బిడ్డల విషయంలో ఇది దేవుని చిత్తమైయున్నది.**

ఇప్పుడు మీ బిడ్డల్ని దేవునియందలి భయభక్తులతో పెంచకుండా ఈ లోకానుసారమైన చదువు, ఉద్యోగాలకోసం మీరు దృష్టి పెట్టినట్లయితే అది మీ తల్లిదండ్రుల తప్పు అవుతుంది. ఎందుకంటే మీరు చిన్నపిల్లలుగా ఉన్నప్పుడు మీ తల్లిదండ్రులు మిమ్మల్ని దేవునియందలి భయభక్తులతో పెంచినట్లయితే, మీరు కూడా మీ బిడ్డల్ని దేవునిలో

పెంచుతారు. *"అయితే అతనికి కుమారుడు పుట్టగా ఆ కుమారుడు తన తండ్రి చేసిన పాపములన్నిటిని చూచి, **'ఆలోచించుకొని'** అట్టి క్రియలు చేయక యుండిన యెడల" (యెహెజ్కేలు 18:14)* అని వ్రాయబడిన ప్రకారం, మీ తల్లిదండ్రులు మిమ్మల్ని దేవునిలో పెంచలేదు కాబట్టి, మీరు మీ బిడ్డలను దేవునిలో పెంచే విషయంలో **'ఆలోచించుకొని'** మీ తల్లిదండ్రులు చేసినట్లు కాకుండా మీ బిడ్డలను దేవునిలో పెంచాలి. పెళ్ళి అయిన తర్వాత చాలాకాలం బిడ్డలు పుట్టకపోతే అది వారికి చాలా అవమానంగా భావిస్తారు. గర్భఫలము కోసం ఎన్నో ఆసుపత్రులు తిరుగుతారు. అన్య జనులైతే బిడ్డలకోసం చెట్లు, పుట్టలకి కూడా పూజలు చేస్తారు. క్రైస్తవులైతే హన్నా బిడ్డలకోసం ప్రార్థించినట్లు, కన్నీటి ప్రార్థన చేస్తారు. 'దేవా, నాకు బిడ్డను ఇస్తే నీ సేవ చేయడానికి సమర్పిస్తాను' అని దేవునితో ఒడంబడిక చేసుకుంటారు. కానీ, అడగకుండానే దేవుడు బిడ్డలనిస్తే మాత్రం దేవునితో సంబంధం లేకుండా ఈ లోకానుసారంగా పెంచుతారు. నలుగురు పిల్లలున్నా సరే ఒక్కరినైనా దేవుని కోసం సమర్పించుకుందామన్న ఆలోచన లేకుండా ఈ లోకానుసారంగానే పెంచుతారు. సంఘకాపరులు, సువార్తికులు సైతం తమ బిడ్డలు ఉద్యోగమో, వ్యాపారమో చేసి స్థిరపడాలని కోరుకుంటున్నారే కానీ, దేవుని పని చేస్తూ దేవుని మీద ఆధారపడి జీవించాలని కోరుకోవడం లేదు. విశ్వాసులకు ఆదర్శంగా ఉండాల్సినవారే తమ బిడ్డలను దేవుని పనికి ఉపయోగించకపోతే, విశ్వాసులు ఎలా తమ బిడ్డలను దేవునిపనికి ఉపయోగించాలనుకుంటారు? తమ బిడ్డలను ఇతర పిల్లలతో పోల్చాలనుకున్నప్పుడు ముందుగా సంఘకాపరుల బిడ్డలనే ఎంచుకుంటారు. 'పాస్టరుగారి పిల్లలు ఉద్యోగం చేయడం లేదా, వ్యాపారం చేయడం లేదా' అని వారి పిల్లలతో పోలుస్తారు. దేవునియందు భయభక్తులు కలిగి ఉన్నవారు ఉద్యోగమో, వ్యాపారమో చేయడం పాపమేమి కాదు. దేవునియందు భయభక్తులు లేకుండా ఉద్యోగాలు చేసే క్రైస్తవులు లంచాలు తీసుకోవడం లేదా? వ్యాపారాలు చేసే క్రైస్తవులు మోసాలు చేయడం లేదా? *"లంచము తీసి కొనకూడదు; లంచము దృష్టిగలవానికి గ్రుడ్డితనము కలుగ జేసి, నీతిమంతుల మాటలకు అపార్థము చేయించును" (నిర్గమ. 23:8)* అని దేవుడు చెప్పినప్పటికీ ఉద్యోగం చేసే క్రైస్తవులు లంచం తీసుకోకుండా ఉంటున్నారా? ఉద్యోగమో, వ్యాపారమో చేయడం తప్పు కాదు కానీ, దేవునియందు భయభక్తులు లేకుండా ఉండటమే పాపము చేయడానికి కారణం అవుతుంది. మీ బిడ్డలను పెంచే విషయంలో మీరు ఎవరినీ ఆదర్శంగా తీసుకోకుండా క్రైస్తవులకు ప్రామాణిక గ్రంథమైన బైబిలులో దేవుడు ఏం చెప్పాడో దాని ప్రకారం చేయండి. మీ తల్లిదండ్రులు మిమ్మల్ని ఎలా పెంచారన్న దానితో సంబంధం లేకుండా మీరు కన్న మీ బిడ్డలను ఎలా పెంచాలో **'ఆలోచించుకొని'** వారిని దేవునియందలి భయభక్తులతో పెంచండి. మీ వృద్ధాప్య మందు మీరు సంతోషంగా ఉండాలంటే ఇప్పుడు మీ బిడ్డలు దేవునిలో ఎదగాలి. **ఇది దేవుని చిత్తమైయున్నది.** **(సశేషం)**


## ఇంటర్నెట్‌లో తెలుగు బైబిల్

**మీరు ఎక్కడున్నా సరే, మీ స్మార్ట్ ఫోన్, ల్యాప్‌టాప్, డెస్క్‌టాప్‌లలో తెలుగు బైబిల్ చూడవచ్చును. అంతేకాక తెలుగు-ఇంగ్లీషు ప్యారలల్ బైబిల్, తెలుగు ఆడియో బైబిల్, తెలుగు బైబిల్ ఎన్‌సైక్లోపీడియా, తెలుగు ఆడియో, వీడియో పాటలు, తెలుగు పాటల రచనలు, అద్భుత సాక్ష్యములు, బైబిల్ వాల్‌పేపర్స్, తెలుగు క్రైస్తవ పుస్తకములు ఇంకా మరెన్నో మీ కోసం... నేడే దర్శించండి...**

**www.onlinetelugubible.net**

# దేవుని మార్గములో నడుచుట

హన్నాకృప పాఠకులకు ప్రభువైన యేసుక్రీస్తు నామమున మీకందరికి శుభములు. అందురూ బాగున్నారా? రోజులు గడిచిపోతున్నాయా? ఎలా గడుపుతున్నారు? ఎటువంటి పనులతో నీ రోజులను లేక దినములను మీరెలా గడుపు తున్నారు? మనం అసలు పని చేసినా చేయక పోయినా రోజులు, మాసాలు, సంవత్సరాలు గడిచిపోతాయి. సూర్యుడు ఉదయిం చును మరియు అస్తమించును. ఈ రోజు గడిచి పోవును. "గర్భములో నేను నిన్ను రూపింపక మునుపే నిన్నె రిగితిని" (యిర్మీయా 1:5) దేవుడు మనిషిని పుట్టించక ముందే, గర్భములో రూపుదిద్దుకోకముందే ఆయనకు మన గురించి ముందే తెలుసని ఈ వాక్యం స్పష్టంగా చెబుతోంది. ఇది నిత్యమైన ప్రణాళికను మరియు ప్రేమను తెలియజేస్తుంది. ప్రతిఒక్కరికి వారిపట్ల దేవునికి ప్రణాళిక ఉంటుంది. ఆ ప్రణాళిక తెలుసుకోవాల్సిన భాధ్యత మనదే (నీదే). ప్రతిరోజు దేవుని ప్రణాళిక చొప్పున నీవు జీవించుట ఆయనకు ఎంతో సంతోషము. యిర్మీయా బాలుడుగా ఉన్నప్పుడే ప్రభువు అతనిని పిలిచెను. "నీవు గర్భము నుండి బయలుపడక మునుపే 'నేను నిన్ను నియమించితిని' (యిర్మీయా 1:6). యిర్మీయా తన తల్లి గర్భములో ఒక చిన్న కణముగా ఉన్న ప్పుడే, దేవుడతనిని ఎరిగి ప్రవక్తగా ప్రతిష్ఠించెను. యిర్మీయా విషయంలో దేవుడు ప్రణాళిక కలిగియున్నట్లే మన విషయంలో కూడా ప్రణాళిక కలిగియున్నాడు. ఈ తలంపు మనము శ్రమలలో ఉన్నప్పుడు, వెళ్తునప్పుడు ఎంతగానో ప్రోత్సాహాన్ని ఇస్తుంది కదా! నీ జీవితంలో ఆయన (దేవుని) ప్రణాళిక తెలుసుకున్నప్పుడే ఆయన మార్గములో నీవు నిశ్చింతగా, ధైర్యంగా వెళ్ళగలవు. లేకపోతే రేపు ఏమి సంభవించునో అన్న భయంతో నీవు ఉంటావు. ఒకవేళ ఆ మార్గము నీకు కనబడుట లేదా? దారి మూసుకు పోయినట్టు అనిపిస్తుందా? ఇది అపవాది యొక్క తలంపు. దేవుడు నిన్ను ఏర్పరచుకొనెను. మరియు నీ జీవితములో ఆయన ప్రణాళిక నెరవేరును. ఆయన నీ కొరకు నూతన మార్గములను నిర్మించును. "ఇదిగో నేనొక నూతన క్రియ చేయుచున్నాను ఇప్పుడే అది మొలుచును. మీరు దాని నాలిచింపరా? నేను అరణ్యములో త్రోవ కలుగ జేయుచున్నాను, ఎడారిలో నదులు పారజేయుచున్నాను". (యెషయా 43:19). నీ మార్గముల అడ్డుగా ఉన్న ప్రతి అడ్డంకులను తొలగించుట ఆయన పని. "ఏలయనగా ఆయన యిత్తడి తలుపులను పగులగొట్టి యున్నాడు, ఇనుపగడియలను విరుగగొట్టి యున్నాడు. (కీర్తనలు 107:16). అంతేకాక ఆయన చూపిన మార్గములో నడువమని నీకు బోధిస్తాడు. "ఇదే త్రోవ దీనిలో నడువుడి అని నీ వెనుక నుండి యొక శబ్దము నీ చెవులకు వినబడును" (యెషయా 30:21). కాబట్టే నిన్ను నీవు ఆయనకు అప్పగించుకొనుము. "నీ ప్రవర్తన అంతటియందు ఆయన అధికారమునకు ఒప్పుకొనుము అప్పుడు ఆయన నీ త్రోవలను సరాళము చేయును" (సామెతలు 3:6). ఆయన తెరచిన మార్గాన్ని ఎవరూ మూయలేరు. "ఇదిగో తలుపు నీ యెదుట తీసి యుంచి యున్నాను; దానిని ఎవడును వేయనేరడు" (ప్రకటన 3:8). నీవు దేవున్ని అనుమతించిన యెడల, ఆయన మాటకు లోబడిన యెడల, ఆయనతో కూడా ఆయన మార్గములో నీవు నడిచిన యెడల, దేవుడు నిన్ను తన ఆత్మతో అభిషేకించి మరియు నీ ద్వారా తన రాజ్యమును భూమి మీద నిర్మించును. దేవునికి వయస్సుతో సంబంధముండదు. దీనికి నీవు సిద్ధమా? సిద్ధమైతే 'ఆమెన్' అని చెప్పండి.

–ఇట్లు, **డా॥ సుష్మ ప్రశాంత్, నెల్లూరు**


**సండేస్కూల్/V.B.S. బుక్స్**
**మరియు గేమ్స్ కొరకు**
**ఫోన్: 9440217726**

# నా కుటుంబము



**భార్య, భర్త, పిల్లలు కలిసి ఒకే చోట ఉంటే దానిని కుటుంబము అంటారు. పిల్లలు ఉన్నా లేకపోయినా భార్యా భర్తలు కలిసి జీవిస్తున్నా కుటుంబమనే అంటారు. కుటుంబ వ్యవస్థ అనేది దేవుని ప్రణాళికలో భాగమే. కుటుంబ వ్యవస్థలో స్త్రీ ప్రధాన భూమిక పోషిస్తుంది.**

---

మంచి చదువుల కోసం తమ పిల్లల్ని హాస్టల్సులో చేర్పించే తల్లిదండ్రులు వారి కుటుంబ విషయములో దేవుని ప్రణాళికను వెక్కిరించినవారవుతారు. పెద్ద చదువులు, హోదా అన్ని మానవ జీవితానికి కుటుంబానికి ఏమి తెచ్చి పెట్ట లేదు. ఒక ఇంట్లో తండ్రి తన బిడ్డల భవిష్యత్తు విషయం ఏ విధంగా ప్రవర్తిస్తాడో వారి బిడ్డలు పెరిగి పెద్దయి వారి కుటుంబాలు ఏర్పరచుకున్న తర్వాత అదే బాటలో తమ కుటుంబాలను నడుపుతారు. కనుక దేవుడు మనకు ఏర్పాటు చేసిన కుటుంబంలోని అంటే భార్యాభర్త, పిల్లలు కలసి ప్రభువులో జీవిస్తూ ప్రేమానురాగాలు పంచుకుంటూ ఓర్పు క్షమ తర్ఫీతు చేసుకుంటే...

“నెమ్మదిగల ఇండ్లు నిజ సౌఖ్యకాలములు ఇమ్మహి ఫలియించు నైశ్వర్యధికముల్ ఇమ్ముగ కలిగిన హృదయులమై వందనమ్ములు రుణపడి యున్నాము నీకు” అనే వచనం అర్థమవుతుంది.

నా స్నేహితుడు ప్రసాదరావు ప్రభువులోనికి వచ్చిన తర్వాత నాతో ఫోనులో మాట్లాడుతూ (ఆయన పెద్ద ఆఫీసరు. అంతేకాక అనేకులకు సహాయపడుతూ క్షణం తీరిక లేకుండా ఉంటారు) ‘నేను ప్రతిరోజు అరగంట నా పిల్లలతో దేవుని విషయాలు ముచ్చటించడానికి సమయం పెడుతున్నాను’ అన్నాడు. మేమున్న పరిస్థితులలో అది సాధ్యం కాదు అనుకుంటారు చాలామంది. ఒక్క విషయం మాత్రం యధార్థం. అదేమంటే మనిషి ఏదైనా చేయాలని నిశ్చయించుకుంటే అది తప్పక చేయగలడు. దేవునితో సహవాసం కలిగిన వారికి వారి కుటుంబం కంటే మాధుర్యమైన పరిస్థితి లోకంలో ఈ జీవితంలో మరెక్కడా దొరకదు.


పరిశుద్ధ గ్రంథములో మానవులకు ఇవ్వబడిన ఆజ్ఞలన్నీ మానవులు వాటిని అనుసరించి దీవెన పొందాలని సూచిస్తున్నవి. ఈ దీవెనలు పొందటానికి ఆత్మీయ జీవితానికి సంబంధం లేదు, మతానికి సంబంధము లేదు. దశమ భాగము విషయంలో దానిని ఎవరూ నిక్కచ్చిగా ఆచరించినను బీదవానిగా ఉండడు. అంటే డబ్బు విషయంలో వెసులుబాటు సరిగా లేనివారు అప్పుల్లో ఉన్నవారు దశమభాగము తీసి అంటే మలాకి 3:7-10 వరకు అక్షర క్రమంలో ఆచరించి నన్ను శోధించండి అని ప్రభువు అంటు న్నాడు. అలాంటప్పుడు బీదలు ఎలా ఉంటారు?

అదేవిధంగా కుటుంబ విషయములో నీ తండ్రిని, నీ తల్లిని సన్మానించు, నీవు భూమి మీద దీర్ఘాయుష్మంతుడివి అవుతావు. దీర్ఘాయుష్షు అంటే దేవుడిచ్చే ఆయుష్షు. ఆరోగ్యవంతమైన ఆయుష్షు. ఇది మందుల వలన వచ్చేది కాదు. దేవుని ఆజ్ఞను పాటించటం ద్వారా సంక్రమించేది.

తల్లిదండ్రులను సన్మానించటమంటే? వారి ప్రతి అవసరతను, నీ కుటుంబ సభ్యుల అవసరముల కంటే, నీ సొంత అవసరతల కంటే ముందుగా తీర్చటం అన్నమాట. వృద్ధులై, బలహీనులై తమ సొంత శరీరావసరతలను కూడా స్వయంగా తీర్చుకోలేని తల్లిదండ్రులను హీనంగా, విసుకుగా, కొంత ఎగతాళిగా చూస్తున్నామా? ప్రతి ఒక్కరికి తల్లి దండ్రులు ఉన్నారు. ప్రక్కింటి వారి విషయం కాక, మన కుటుంబం లోని మన తల్లిని తండ్రిని వృద్ధాప్యంలో ఎంత గౌరవంగా ప్రేమగా చూస్తామో మనం అంత దీవించబడతాము. మన తల్లికాని, తండ్రికాని మనకంటే ముందే చనిపోతారు. అంటే మనం వారిని సన్మానించి దీర్ఘాయుష్షు పొందే అవకాశం కొద్దికాలమే! ఇప్పుడే వారిని సన్మానించి దీవెన సంపాదించుకుంటే మంచిది కదా! **(సశేషం)**

# ఈ నెల ప్రశ్న - మార్చి-2026

**యూదా రాజైన యెహోషాపాతు యొక్క తల్లి పేరు ఏమిటి? (1రాజులు)**




మీ జవాబు (రెఫరెన్సుతో సహా) ఈ నెల 15వ తేదీలోపు 9440217726 నంబరుకి వాట్సాప్ ద్వారా మాత్రమే పంపించాలి. సరైన సమాధానం పంపిన వారిలో **'లక్కిడిప్'** ద్వారా ఒకరిని ఎంపిక చేసి వారికి రూ.250/-లు విలువ చేసే **'అపొస్తలుడు'** అనే పుస్తకం బహుమతిగా ఇవ్వబడుతుంది. అయితే ఈ అవకాశం కేవలం **'చందాదారులకు మాత్రమే'**. అనగా చందా చెల్లించిన వారు (చందాదారుల పట్టికలో పేరు ఉన్నవారు) ఈ ప్రశ్నకు జవాబు పంపించాలి. 15వ తేది లోపు చందా చెల్లించేవారు కూడా పాల్గొనవచ్చును. ఈ క్రింది బాక్సులో జవాబు, మీ పేరు, బుక్ సీరియల్ నంబరు వేసి ఫోటో తీసి వాట్సాప్ ద్వారా పంపించాలి. పేరు, సీరియల్ నంబరు లేకపోతే వారి పేరు లక్కిడిప్‌లో చేర్చబడదు.

జవాబు...........................................................

పేరు...............................................................

గ్రామము................బుక్ సీరియల్ నంబరు...........

**ఫిబ్రవరి-2026 ప్రశ్న జవాబు :**
**బెనాయా (2సమూయేలు 23:20)**

(జవాబు మరియు రెఫరెన్సు తప్పని సరిగా వ్రాయాలి)

**జవాబులు పంపినవారు :**

1. టి. క్రిస్టియానమ్మ- నందికొట్కూరు
2. జి. ఏంజల్ పౌలాస్- ఒంగోలు
3. బి. నెహెమ్యా-చిన్నగంజాం
4. కె. మార్టిన్ మధుచరణ్-పులివెందుల

## చందాదారుల వివరములు

| | | |
|---|---|---|
| **పి.వి.కెరోలిన్, గుంటూరు** | **(12-12-25)** | **10000** |
| ఈ.సి.సుగుణమ్మ, పులివెందుల | (26-12-25) | 5000 |
| యు. అనిత, సిరివెళ్ళ | (09-12-25) | 5000 |
| డా॥ బి. ప్రజ్వలిత్ రూబేన్, హన్మకొండ | (12-10-24) | 5000 |
| రెవ.డా॥ వి. విజయకుమార్, బొబ్బిలి | (15-01-24) | 5000 |
| రావెల ప్రసాదరావు, గుంతకల్లు | (21-06-24) | 5000 |
| మేరిసలోమి, సిరివెళ్ళ, కర్నూలుజిల్లా | (29-11-22) | 5000 |
| డా॥ క్రిస్టియన్ సిరప్ప, అనంతపూర్ | (23-01-26) | 3000 |
| బి. ప్రభువరకుమార్, రామన్నపేట | (24-06-25) | 3000 |
| కె. రజిని, నరసరావుపేట | (15-06-25) | 3000 |
| బి. రవికుమార్, హైదరాబాద్ | (26-11-25) | 2000 |
| రావెల ప్రసాదరావు, గుంతకల్లు | (22-08-25) | 2000 |
| పి. జయదేవి, గుంటూరు | (03-07-25) | 2000 |
| వై. సంధ్యారాణి, ఒంగోలు | (04-01-25) | 2000 |
| డా॥ సిహెచ్‌కె. సుష్మప్రశాంత్, నెల్లూరు | (22-01-24) | 1500 |
| కొడవటికంటి అశోక్‌కుమార్, ఒంగోలు | (09-08-25) | 1000 |
| రావెల ప్రసాదరావు, గుంతకల్లు | (27-03-25) | 1000 |
| జి. కమలాకర్, ఒంగోలు | (03-03-25) | 1000 |
| శ్రీమతి రూతు హోసన్న, కావలి | (09-11-24) | 1000 |
| జి.మాణిక్యమ్మ, అనంతపురం | (25-03-24) | 1000 |
| డి. ప్రభావతి, కొడవకల్లు, కృష్ణాజిల్లా | (12-12-25) | 800 |
| బి. నెహెమ్యా, చిన్నగంజాం | (07-01-26) | 500 |
| పి. దేవదానం, గుంటూరు | (17-10-25) | 500 |
| యం. విల్సన్ సామ్యేల్, నెల్లూరు | (08-09-25) | 500 |
| డి. శ్యామ్‌సిన్హా, బాపట్ల | (04-09-25) | 500 |
| ఆర్. జయమ్మలాబాను, గుంతకల్లు | (16-07-25) | 500 |
| జి. జార్జిథామస్, దుగ్గిరాల | (12-03-25) | 500 |
| కె. ప్రకాశరావు, నరసరావుపేట | (14-01-25) | 500 |
| బి. సరోజిని, గుంతకల్లు | (06-05-25) | 400 |
| కె. స్వప్నిక, మార్కాపురం | (20-02-26) | 350 |
| జి. హనోక్, తూర్పుగంగవరం | (12-02-26) | 350 |
| జి. మేరిక్యాథరిన్, ఒంగోలు | (11-02-26) | 350 |
| డి. శామ్యుల్ డేవిడ్, దేవరపల్లి | (04-02-26) | 350 |
| డి. నాగేశ్వరరావు, సంతరావూరు | (31-01-26) | 350 |
| కె. ప్రభాకర్, వెంకటగిరి | (06-01-26) | 350 |
| సిహెచ్. దయరాజు, రామానుజపురం | (05-11-25) | 350 |
| కె. మార్టిన్‌మధుచరణ్, పులివెందుల | (18-10-25) | 350 |
| టి. క్రిస్టియానమ్మ, నందికొట్కూరు | (08-09-25) | 350 |
| పి. స్వప్న, పాల్వంచ | (09-08-25) | 350 |
| మారనాత బైబిల్ సెమినరీ, విజయవాడ | (06-08-25) | 350 |
| జి. ఏంజల్ పౌలాస్- ఒంగోలు | (02-08-25) | 350 |
| జి. రవి, వేల్పూరు | (12-07-25) | 350 |
| స్వయంప్రభ, చిలకలూరిపేట | (14-06-25) | 350 |
| యస్. రాజశేఖర్, కర్నూలు | (04-06-25) | 350 |
| జి. దేవదాసు, నంద్యాల | (05-04-25) | 350 |
| జి. కళావతి జాకబ్, ఒంగోలు | (03-04-25) | 350 |
| ఆర్.ఆర్.కె.పీటర్-విశాఖపట్నం | (23-03-25) | 350 |
| పి. జాన్‌బాబు-గోపాలపురం | (21-03-25) | 350 |
| ఎ. ప్రభుచరణ్-జగిత్యాల | (19-03-25) | 350 |
| పి. నీలిమారాజారత్నం, ఉయ్యూరు | 14-03-25) | 350 |
| సిహెచ్. శైలజ, విజయవాడ | (04-04-25) | 200 |

## చిన్నపిల్లల పేజి

# పాపము

స్కూల్లో ఆసక్తి గల విద్యార్థులు 500 రూపాయలు చెల్లించి పిక్నిక్‌కి వెళ్ళాలని నోటీసు పంపారు. శేఖర్ మనసు ఉసూరుమంది. గత మూడు సంవత్సరాలుగా తను పిక్నిక్‌కి వెళ్ళాలనుకుంటున్నప్పటికి తల్లి అనుమతి లభించక ఆగిపోవడం జరుగుతుంది. ఈసారి కూడా అంతే అని తనలో తాను అనుకున్నాడు.

తల్లి సమాధానం తెలిసినా, మరొకసారి అడిగి చూద్దాం అని పిక్నిక్‌కి వెళ్ళడానికి అనుమతి ఇవ్వమని తల్లిని అడిగాడు. ఊహించినట్టే తల్లి తన వద్ద అంత డబ్బులు లేవని చెప్పి వద్దంది.

మరునాడు పిక్నిక్ వెళ్ళే ఫ్రెండ్స్ అందరూ పిక్నిక్ గురించి చెప్పే సంగతులు వినగానే ఎలా అయినా సరే పిక్నిక్‌కి వెళ్ళాలి అని నిశ్చియించుకున్నాడు శేఖర్. కానీ 500 రూపాయలు ఎలా? అమ్మ ఒంటరిగా ఎంతో కష్టపడి తనను చెల్లిని చదివిస్తుంది. కాబట్టి డబ్బులు కోసం అమ్మని ఇబ్బంది పెట్టకూడదు. వచ్చే ఏడాది పిక్నిక్‌కి వెళ్ళవచ్చులే అని ఆలోచిస్తూ... తల్లిమాట వింటానని, బుద్ధిగా నడుచుకుంటానని మరణశయ్యపై ఉన్న తండ్రికి ఇచ్చిన మాటను జ్ఞాపకం చేసుకుంటూ నీళ్ళు నండిన కళ్ళతో ఇంటి ముఖం పట్టాడు శేఖర్.

సాయంత్రం స్కూల్ నుండి ఇంటికి వచ్చిన శేఖర్‌కి అమ్మ చేతిలో డబ్బు పెట్టి వెళ్తున్న పక్కింటి ఆంటీ కనపడింది. ఆ డబ్బు చూడగానే శేఖర్‌కి ఎక్కడలేని సంతోషం వేసింది. డబ్బు ఉంది కాబట్టి తల్లి తనను పిక్నిక్‌కి పంపిస్తుంది అనుకున్నాడు శేఖర్. కానీ తల్లి సమాధానంలో ధోరణిలో ఎటువంటి మార్పు లేదు.

డబ్బులు ఉండి కూడా తల్లి తనను పిక్నిక్‌కి పంపలేదని శేఖర్‌కి కోపం వచ్చింది. అంతే ఆ కోపంలోనే ఎలాగైనా సరే అమ్మ దాచిన డబ్బులో నుండి 500 రూపాయలు కొట్టేసి పిక్నిక్ వెళ్ళాలని నిశ్చయించుకున్నాడు.

అనుకున్నట్లే అమ్మ దాచిన డబ్బుల్లో 500రూ దొంగతనం చేసి, అమ్మకి అనుమానం రాకుండా జాగ్రత్త పడ్డాడు. దొంగతనం చేసినందుకు భయమేసినప్పటికి పిక్నిక్‌కి వెళ్ళబోతున్నందుకు లోలోపల సంతోషించాడు శేఖర్.

మరుసటి రోజు నుండి తల్లి తన దొంగతనం ఎక్కడ పట్టేసుకుంటుందో అనే భయంతో స్కూల్ సమయం వరకు తల్లికి ఎదురుపడక హడావిడిగా స్కూల్‌కి వెళ్ళడం ప్రారంభించాడు. మొదట్లో మనసులో కాస్త గాభరాగా ఉన్నా, నాలుగైదురోజులు గడిచాక తన దొంగతనం బయటపడలేదని అవగతమై దొంగతనం గురించి మరచిపోయాడు శేఖర్.

పిక్నిక్ రోజు రానే వచ్చింది. కంగారు కంగారుగా బయలుదేరి పోయాడు. ఆ కంగారులో లంచ్‌బాక్స్ తీసుకెళ్ళడం మరచిపోయాడు.

కొడుకు లంచ్‌బాక్స్ తీసుకెళ్ళలేదని గ్రహించిన తల్లి లంచ్‌బాక్స్ తీసుకొని స్కూల్‌కి వెళ్ళింది. శేఖర్ పిక్నిక్‌కి వెళ్ళాడని తెలుసుకొన్ని నిశ్చేష్టురాలైంది. పన్నెండేళ్ళు కూడా నిండని శేఖర్‌కి అంత డబ్బు ఎక్కడిది? అని ఆలోచిస్తూ ఒక వైపు భయం, ఒక వైపు కోపంతో కూడిన రకరకాల ఆలోచనలతో మానసిక సంఘర్షణతో ఇల్లు చేరింది తల్లి.

తన కోసం ఇంటి వద్ద వేచియున్న పక్కింటి ప్రమీలను చూసి తన ఆలోచనలలో నుండి బయటపడి, ఏం ప్రమీల చాలాసేపయ్యిందా వచ్చి? అని అడిగింది. ఊరి నుండి తెలిసిన వాళ్ళు వచ్చారు. దాచమని నేను నీకు ఇచ్చిన డబ్బులు ఇస్తే అమ్మకు పంపుదామని వచ్చాను అంది ప్రమీల.

డబ్బులలో ఐదువందలు తగ్గినవని తెలియగానే విషయం పూర్తిగా అవగతమైంది తల్లికి. ఇంటి ఖర్చులకని దాచిన

**(మిగతాది 14వ పేజిలో)**

## బైబిల్ పద వినోదము-14 జవాబులు

### రూతు - సమూయేలు

| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| తా | ను | సె | శి | ల | దా | వి | చ్చి | రా | న | ఆ | జ్ఞ | ను | ఒ | ర్శీ |
| వ | ట | ను | క్ష | కొ | గో | గై | డు | లీ | మా | క | ఫీ | ప్రా | లు | ద |
| ల | మి | న | యె | బో | ను | హో | ఏ | వా | సం | దా | నె | ర్థ | వ | ర్ఘ |
| క | ఒ | యో | ట్లు | య | న | క | చు | షిం | తో | సు | హో | న | యు | దీ |
| రూ | డు | ద | న | జు | పె | హ | టా | న | బ | డు | సు | లు | ల | ద్ధి |
| ర్పిం | తు | అ | ను | ల | కు | ని | లు | క్ష | ము | ళ్ల | క | బ | మ్రు | ను |
| చు | ట | వ | ల | న | లె | ఆ | న్నా | య | ము | న | ను | స | సం | తో |
| గె | రి | ప | లో | పం | మె | ను | ఆ | లు | నా | చు | హ్లో | షిం | గీ | అం |
| చిం | చు | ము | రా | ట | లీ | ల్యో | స | వే | బ | లు | ము | శ | లు | అ |
| లు | జ్ఞ | మా | ఆ | టె | ఎ | కి | మూ | యో | న్నా | కం | ట | ల్మా | చు | ర్పిం |
| ల్గా | ను | గై | దు | ఓ | కొ | ను | యే | ట | యు | హ | న | ను | పొ | రు |
| గి | న | క్రొ | బో | అ | బె | ళ్ల | లు | బు | యా | మో | చ | నా | ట్టే | జ |
| వ్వ | ప | అ | కా | బీ | ఓ | దు | ర్పిం | స | చు | ట | సూ | ల్కా | హా | నె |
| వి | జ్ఞా | ట | ఈ | యూ | ది | ర్యా | మా | టె | న్ని | కం | హో | ఎ | లో | బె |
| ను | వి | ట | యు | దా | దు | ష్ఠో | అ | శ్రే | ష్ఠ | ధి | ఫ్లీ | ము | షి | ఎ |

**జవాబులు పంపినవారు :**

1. యం.రాజు–ముగతి, 2. యం. స్వయంప్రభ– చిలకలూరిపేట, 3. పి.విజయకుమారి–ఒంగోలు, 4. కె.మార్టిన్ మధుచరణ్–పులివెందుల, 5. సి.హెచ్.దయరాజు–రామానుజపురం, 6. వి. వినోద్‌కుమార్–మండపం, 7. జె. సుష్మ–దొడ్డదేవరపాడు, 8. రంజిత్‌సింగ్‌రామానుజులు –ఒంగోలు, 9. బి. నెహెమ్యా–చిన్నగంజాం, 10. కె. చిన్న యోసేపు–చిన్నదోర్నాల, 11. జి. ఏంజల్ పౌలాస్–ఒంగోలు, 11. బి. ప్రేమలత–నెల్లూరు.


## కొడవటికంటి రచనలు

**అపొస్తలుడు** – రూ. **250/-**
(అపొస్తలుడైన పౌలు కథ – నవల)

**జప్నత్పనేహు** – రూ. **250/-**
(యోసేపు కథ – నవల)

**నా చిత్తానుసారుడు** రూ. **250/-**
(దావీదు కథ – నవల)

**మిక్కిలి సాత్వికుడు** రూ. **150/-**
(మోషే కథ – నవల)



# బైబిల్ పద వినోదం - 15

## ఇశ్రాయేలు రాజులు

ఈ క్రింది పదాలను ప్రక్కనున్న అక్షరాలలో వెదకండి. పదాలు అడ్డంగా, నిలువుగా, క్రాస్‌గా ఉండవచ్చు, కానీ పదాలు ఒకదాని మీదగా ఇంకొకటి గుర్తించ కూడదు. గుర్తించిన క్రింది పదమును (✓) టిక్ పెట్టండి. మిగిలిన అక్షరాలను ఎడమ నుండి కుడికి, కుడి నుండి ఎడమకు సమకూర్చి వచ్చిన వాక్యమును క్రింద బాక్స్‌లో వ్రాయండి.

| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| య | గా | ప్ర | యె | యా | యె | హో | రా | ము | స | ప | గే | డి | భా | బ |
| రొ | ను | దీ | జె | లు | కొ | సి | రి | యా | సి | మో | హ | ము | యె | ర |
| బా | నా | చు | బె | యే | న్న | స | మ | పె | క | హు | జీ | షా | స్త | జ |
| ము | దా | హ్యే | లు | జా | జె | నా | రా | లా | ను | నా | బో | తు | స్కు | తు |
| యొ | బు | క | ద్ద | హ | క | ను | మా | య | న | కు | మ్రి | రం | మ | ప |
| తు | తి | పె | ఓ | శ్రాం | ర్యా | వి | కు | మీ | ను | ఒ | నే | డి | ద | రె |
| బా | ము | క | దే | ఓ | లు | గ | మ్రి | జే | య | తు | ఏ | ను | నే | సా |
| నె | నే | ను | దు | బ | డ | జి | కు | తి | షే | త్వి | లీ | జ్యా | సా | ను |
| దీ | షూ | న | బు | ద్యా | మ | కె | ర్సా | న | హో | లు | యా | స్సు | హ | గ |
| మీ | క | హో | ను | గ | ష | రీ | ను | కి | డ | డ | వా | యె | ల | అ |
| మీ | అ | ద | నా | కా | ల్లూ | తు | జు | ద్రో | డి | దూ | ఎ | ష | త్తి | కొ |
| ఎ | ను | కొ | ర్చు | నే | ము | ద్ద | హో | ను | హూ | రు | యొ | యా | నా | ని |
| లీ | డి | షో | మ్రో | ను | అ | యి | యా | యె | ప్పు | గా | ము | హే | న | మె |
| షా | తి | శ్రాం | వి | కు | ల | ర్మీ | హో | ము | ణ | బం | ప్రా | మీ | ఏ | డు |
| దొ | షు | యా | హో | యె | ర | యా | యె | కు | దు | ద | న్హా | బె | ను | లా |

పేరు...........................గ్రామము...........................

అడ్రస్ లేబుల్ మీద ఉన్న బుక్ సీరియల్ నంబరు...........................

**'బైబిలు పద వినోదము-15'** పూర్తి చేసిన తర్వాత పేరు, ఊరు, అడ్రస్ లేబుల్ మీద ఉన్న బుక్ సీరియల్ నంబరు వ్రాసి ఈ పేజీని ఫోటో తీసి 9440217726 నంబరుకి వాట్సాప్ ద్వారా పంపగలరు లేదా ఈ పేజీని జెరాక్స్ తీసి **15వ తేదీలోగా** మా అడ్రసుకు పంపగలరు. సీరియల్ నంబరు వేయకపోతే వారి పేరు ప్రచురింపబడదు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| యరొబాము | యెహోయాహాజు | ఏలీయా | యిర్మీయా | నాదాబు | యెహోయాషు |
| ఎలీషా | కిద్రోను | తిర్సా | బయెషా | జెకర్యా | సారెపతు |
| కెరీతు | గాదీ | ఏలా | షల్లూము | యెజెబెలు | ఓదేదు |
| జిమ్రి | మెనహేము | గేహజీ | షూనేము | ఒమ్రి | పెకహ్యా |
| బంగారుదూడలు | సిరియా | అహాబు | పెకహు | నయమాను | బెనదదు |
| అహజ్యా | హోషేయ | నాబోతు | దమస్కు | యెహోరాము | నెబాతు |
| ఓబద్యా | యెహూ | షోమ్రోను | యెషయా | హజాయేలు | |

**పై పదాలను గుర్తించిన తర్వాత మిగిలిన అక్షరాలను సమకూర్చి, వచ్చిన వాక్యమును ఇక్కడ వ్రాయండి.**

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ (మత్తయి 11:28,29)